జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED



గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా ఉళ్ల స్టాఫ్ రిపోర్టర్, విద్యాసంస్థల ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
94402 31967

రంగారెడ్డి | బుధవారం 4 నవంబర్ 2026 | సంపుటి : 17 | సంచిక : 112 | పేజీలు : 8 | వెల : 1/- | RNI NO.APTEL/2010/36516

శ్రీ పనాభవ నామ సంవత్సరం, మాసం : జ్యేష్ఠ మాసం, గ్రీష్మ ఋతువు, ఉత్తరాయణం, సూర్య చంద్రుల సమయాలు సూర్యోదయం : 5:28 , సూర్యాస్తమయం : 6:32 , చంద్రోదయం : 3:38 చంద్రాస్తమయం : 3:07 పంచాంగం, తిథి : శుద్ధ ద్వాదశి రా. 10:31 వరకు, తర్వాత త్రయోదశి, నక్షత్రం: విశాఖ రా. 8:10 వరకు, తర్వాత అనూరాధ, యోగం : సిద్ధం మ. 1:19 వరకు, తర్వాత సాధ్యం, కరణం: బవ ఉ. 9:47 వరకు, తర్వాత బాలవ రా. 10:31 వరకు, తర్వాత కౌలవ

Published From RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA | http://www.prajajyothinews.com | Mail : prajajyothidaily@gmail.com

నిరుపేదలకు వైద్యమే లక్ష్యం!



ఏడేళ్లలో మూడు కోట్ల మందికి ఉచిత సేవలు

త్వరలో డీమ్డ్ విశ్వవిద్యాలయంగా పట్నం మహేందర్‌రెడ్డి వైద్య కళాశాల

'అధ్యాయ్--2026' వేడుకలు ప్రారంభించిన ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం

విద్యార్థుల ప్రగతిపై నిరంతర మూల్యాంకనం చేపట్టాలి



పరిగి, నవంబర్ 03 (ప్రజాజ్యోతి): విద్యార్థుల విద్యా ప్రగతిని ఎప్పటికప్పుడు అంచనా వేయడానికి పాఠశాలల్లో నిరంతర మూల్యాంకనం నిర్వహించాలని వికారాబాద్ జిల్లా అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ రామ్ మస్తాన్ సూచించారు. విద్యా సంవత్సరం ప్రారంభంలో నిర్వహించిన బేస్‌లైన్ పరీక్షల అనంతరం నవంబర్‌లో మిడ్లైన్ పరీక్షలు నిర్వహించనున్న నేపథ్యంలో విద్యార్థులను ఇప్పటి నుంచే సన్నద్ధం చేయాలని ఆయన పేర్కొన్నారు. జిల్లా విద్యా ఫలితాల్లో వికారాబాద్ జిల్లాను మొదటి స్థానంలో నిలిపేందుకు

ఆగని అక్రమ నిర్మాణాలు

అక్రమ నిర్మాణాలకు అడ్డేది.. ఇవి అక్రమ నిర్మాణాలు కావా?

అందినకాడికి దండుకోవడమేనా అధికార్ల పని దండన పేరు పేరుతో దగా

సీజ్ పేరుతో బుజులు దులిపే ప్రయత్నం.. ఇంచార్జిల ఇష్టరాజ్యం

ప్రజాధనం పందికొక్కుల పాలు.. అధికారుల అండదండలు ఎవరికి?

ఉన్నత స్థాయి అధికారుల పర్యవేక్షణ ఏది?



కూకట్ పల్లి నవంబర్ 3(ప్రజా జ్యోతి):- ఆల్విన్ కాలనీ డివిజన్‌లో అక్రమ నిర్మాణాల వ్యవహారం రోజురోజుకూ చర్చనీయాంశంగా మారుతోంది. భవన నిర్మాణ నిబంధనలు ఉల్లంఘిస్తున్నారనే ఆరోపణలు, స్థానికుల ఫిర్యాదులు వినిపిస్తున్నా సంబంధిత అధికారుల చర్యలు మాత్రం ఆశించిన స్థాయిలో కనిపించడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అక్రమ నిర్మాణాలు కళ్లముందే సాగుతున్నా అడ్డుకునే బాధ్యత కలిగిన అధికారులు ఏం చేస్తున్నారన్న ప్రశ్నలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి.





నకిలీ నోట్ల ముఠా గుట్టురట్టు!

కుంట్లూరులో నకిలీ నోట్ల తయారీ కేంద్రం

రూ.6.78 కోట్ల దొంగనోట్లు స్వాధీనం

నలుగురు నిందితుల అరెస్టు.. మరో ముగ్గురు పరారీ

ప్రింటర్లు, స్కానర్లు, కట్టింగ్ యంత్రాలు సహా భారీగా సామగ్రి పట్టివేత

అబ్దుల్లాపూర్‌మెట్, నవంబర్ 3 (ప్రజాజ్యోతి): నకిలీ కరెన్సీ నోట్ల తయారీ ముఠా గుట్టును అబ్దుల్లాపూర్‌మెట్ పోలీసులు రట్టు చేశారు. సాంకేతిక ఆధారాలు, విశ్వసనీయ సమాచారంతో మహేశ్వరం జోన్ పరిధిలోని ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ పోలీసులు, షాద్‌నగర్ ప్రత్యేక ఆపరేషన్ బృందం (ఎస్ఓటీ) సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్‌లో నకిలీ నోట్ల తయారీకి పాల్పడుతున్న నలుగురిని అరెస్టు చేశారు. వారి నుంచి సుమారు రూ.6 కోట్ల 78 లక్షల విలువైన నకిలీ కరెన్సీ నోట్లను స్వాధీనం చేసుకున్నారు. ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ పరిధిలోని అబ్దుల్లాపూర్మెట్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పోలీస్ కమిషనర్ డా.తరుణ్ జోషి, మహేశ్వరం జోన్ డీసీపీ డా.కే నారాయణ రెడ్డి, ఇబ్రహీంపట్నం డివిజన్ ఏసిపి కెపివి రాజు, అబ్దుల్లాపూర్ మెట్టు

దుర్గం చెరువు అంగన్వాడీ కేంద్రంలో టిఫిన్ కార్యక్రమం ప్రారంభం

గర్భిణులు, చిన్నారులకు పౌష్టికాహారం అందించడమే లక్ష్యం





మోమిన్ పెట్ నవంబర్ 3 (ప్రజా జ్యోతి) వికారాబాద్ జిల్లా, మోమిన్‌పేట్ మండల పరిధిలోని దుర్గం చెరువు గ్రామంలో మంగళవారం ఉదయం 9 గంటలకు అంగన్వాడీ కేంద్రంలో టిఫిన్ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లావణ్య మోహన్ ముఖ్యంగా పాల్గొని టిఫిన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రాల్లో గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించడం ఎంతో ముఖ్యమని తెలిపారు. చిన్నారుల ఆరోగ్యవంతమైన ఎదుగుదలకు పోషక విలువలతో కూడిన ఆహారం ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు.అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే ఆహార నాణ్యత, పరిశుభ్రత విషయంలో సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. గర్భిణీ స్త్రీలు కూడా పౌష్టికాహారాన్ని తీసుకుంటూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రటరీ లక్ష్మి, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు నాగలక్ష్మి, అంగన్వాడీ టీచర్లు మంగమ్మ, రాములమ్మ, ఆయాలు లక్ష్మి, అనసూయ, గర్భిణీ స్త్రీలు, చిన్నారుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి భారతరత్న ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు

శేరిలింగంపల్లి,నవంబర్ 03 (ప్రజాజ్యోతి): చందా నగర్ లో గల డఫ్ అండ్ డమ్ (చెవిటి మరియు మూగ) స్కూల్ నందు వల్లభాయ్ పటేల్ జయంతి,ఇందిరాగాంధీ వర్ధంతి కార్యక్రమం ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో వారిరువురకు పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు పెన్నులు, పెన్సిళ్ళు,ఎరేజర్లు, షార్పనర్లు,బిస్కెట్లు, ఫ్రూట్స్, పాప్ కార్న్ ప్యాకెట్లు మొదలైనవి పంపిణీ చేసి తదనంతరం మాట్లాడుతూ...వల్లభాయ్ పటేల్ న్యాయవాదిగా,స్వాతంత్ర్య సమరయోధుడిగా, జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడిగా,ప్రజల సంక్షేమం కోసం అనేక సాంఘిక ఉద్యమాలను చేపట్టిన మహోన్నతుడు అని కొనియాడారు. ఆయన భారత రాజ్యాంగ రచనలో ముఖ్య పాత్ర పోషించారు. ప్రాథమిక హక్కుల కమిటీ ఛైర్మన్ గా కూడా వ్యవహరించారు. వారిని మహాత్మా గాంధీ సర్దార్ అనే బిరుదుతో సత్కరించారు.ఆయన స్వాతంత్ర్యానంతరం 500 లకు పైగా స్వదేశీ సంస్థానాలను ఇండియన్ యూనియన్ లో విలీనం కావడానికి కీలక పాత్ర పోషించారు. అలాగే జనాఘడ్ ,హైదరాబాదు లాంటి సంస్థానాలను కూడా ఇండియన్ యూనియన్ లో విలీనం చేసిన ఘనత వారిదే అని పేర్కొన్నారు. భారత ప్రభుత్వంలో ఉప ప్రధానిగా,కేంద్ర హోం శాఖామాత్యులుగా యీ దేశానికి విశేషమైన సేవలు అందించారు.ఆయనను ఆధునిక అఖిల భారత సర్వీసుల స్థాపకునిగా పిలుస్తారు,ఆయన అందించిన సేవలకు భారత ప్రభుత్వం భారతరత్న బిరుదుతో సత్కరించడంతో పాటు ఆయన జన్మదినాన్ని ఐక్యతా దినోత్సవంగా పాటిస్తున్నారు అని తెలిపారు. పేదల పెన్నిధి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతియైన ఇందిరాగాంధీ అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షురాలిగా,కేంద్ర మంత్రిగా,ప్రధాన మంత్రిగా మరియు అలీన దేశాల అధ్యక్షురాలిగా మన దేశానికే కాక అలీన దేశాలకు విశిష్టమైన సేవలు అందించారు అని కొనియాడారు.ఆవిడ ప్రధాన మంత్రిగా ఉన్న సమయంలో రాజభరణాల రద్దుతో పాటు బ్యాంకులను జాతీయం చేయడం జరిగింది.ఆవిడ మన దేశం రక్షణ రంగంలో పటిష్ఠత పొందడం కొరకు అణు పరీక్షలు నిర్వహించడాన్ని ప్రోత్సహించారు.ఆవిడ ఉగ్రవాదాన్ని, వేర్పాటు వాదాన్ని కఠినంగా అణచి వేశారు.పూర్వపు తూర్పు పాకిస్తాన్ నేటి బంగ్లాదేశ్ ఏర్పడటానికి కారకులయ్యారు.పేదల సంక్షేమానికి గరీబీ హటావో నినాదంతో 20 సూత్రాల అర్థిక కార్యకమాన్ని ప్రవేశపెట్టి యీ వర్గాల సంక్షేమానికి కృషి చేసిన మానవతావాది.ఆవిడ మన దేశానికి తొలి మహిళా ప్రధాన మంత్రి.ఆవిడ ఉక్కుమహిళగా పేరుగాంచారు.ప్రపంచంలోనే ద్వితీయ మహిళా ప్రధానమంత్రిగా ఖ్యాతి గడించారు.ఆవిడ ప్రపంచస్థాయిలో శక్తివంతమైన నాయకురాలిగా పేరు గాంచారు.వల్లభాయ్ పటేల్, ఇందిరాగాంధీల జీవితాలను ఆదర్శంగా తీసుకుని నేటి యువత ధైర్యంగా సమాజం ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడాలి అని తెలిపారు.ఈ సందర్భంగా అందరిచేత జాతీయ సమైక్యతకు సమగ్రతకు పాటు పడతానని ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శివరామకృష్ణ, జనార్ధన్, వాణి సాంబశివరావు,పాలం శ్రీను,స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీమతి మెర్సీ,ఉపాధ్యాపకురాలు శోభ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు వైద్యమే లక్ష్యం!

ఏడేళ్లలో మూడు కోట్ల మందికి ఉచిత సేవలు

త్వరలో డీమ్డ్ విశ్వవిద్యాలయంగా పట్నం మహేందర్‌రెడ్డి వైద్య కళాశాల

'అధ్యాయ్--2026' వేడుకలు ప్రారంభించిన ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం







చేవెళ్ల నవంబర్ 03(ప్రజా జ్యోతి): పేదోళ్లకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యం.. వైద్య విద్యలో ఉన్నత ప్రమాణాలు సాధించడమే ధ్యేయం.. ఈ లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని శాసనమండలి ప్రభుత్వ చీఫ్ విప్, పట్నం మహేందర్‌రెడ్డి జనరల్ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. ఏడేళ్లలో ఇప్పటివరకు సుమారు మూడు కోట్ల మంది నిరుపేదలకు ఉచిత వైద్య సేవలు అందించామని వెల్లడించారు. త్వరలోనే తమ వైద్య కళాశాల డీమ్డ్ యూనివర్సిటీగా మారబోతుందని ప్రకటించారు. చేవెళ్లలోని పట్నం మహేందర్‌రెడ్డి జనరల్ హాస్పిటల్ వైద్య కళాశాలలో 'అధ్యాయ్--2026' వేడుకలను విద్యావేత్త, కళాశాల వైస్ చైర్మన్ వరదా రెడ్డితో కలిసి మహేందర్‌రెడ్డి ప్రారంభించారు. ఫెస్ట్ బ్యానర్‌ను ఆవిష్కరించడంతోపాటు క్రీడా మైదానాలను ప్రారంభించారు. అనంతరం ఎంబీబీఎస్ మొదటి సంవత్సరం విద్యార్థుల ఓరియంటేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పేదల సేవే మా లక్ష్యం

వైద్యులు కనిపించే దైవంతో సమానమని మహేందర్‌రెడ్డి అన్నారు. వైద్య వృత్తిని ఎంచుకున్న విద్యార్థులు సేవాభావంతో పనిచేయాలని సూచించారు. ఏడేళ్లుగా నిపుణులైన వైద్యులతో లక్షలాది మంది నిరుపేదలకు వైద్య సేవలు అందించామన్నారు. కళాశాల అనతికాలంలోనే రాష్ట్రంలోనే ప్రముఖ వైద్య విద్యాసంస్థగా గుర్తింపు పొందడం సంతోషంగా ఉందన్నారు. త్వరలో డీమ్డ్ యూనివర్సిటీగా ఎదగడం మరో మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు.

మెరిసిన మెడికోలు.. లక్షన్నర నజరానా

చదువులో ప్రతిభ చూపిన విద్యార్థులను ప్రోత్సహించేందుకు రినీష్ ఎడ్యుకేషనల్ సొసైటీ తరఫున నగదు బహుమతులు అందించారు. ఎంబీబీఎస్ మొదటి సంవత్సరం విద్యార్థి చిట్టిగల్ల ఈశ్వర మారుతీ ప్రసాద్‌కు రూ.75 వేలు, నిఖితకు రూ.50 వేలు, మారుతి చందన తేజకు రూ.25 వేల చొప్పున చెక్కులు అందజేశారు. మొత్తం రూ.1.50 లక్షల ప్రోత్సాహకాలను అందించి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ కళాశాల చైర్మన్, వైస్ చైర్మన్ వరదా రెడ్డి, డీన్, ప్రిన్సిపల్ జోయా రాణి, సూపరింటెండెంట్ రామకృష్ణారెడ్డి, అకడమిక్ డైరెక్టర్ గౌరీ, వైస్ ప్రిన్సిపల్ రాజేశ్వరరావు, సీనియర్ నాయకులు మాసన్నగారి మాణిక్‌రెడ్డి, హెచ్ఆర్ విజయభాస్కర్‌రెడ్డి, ఏజీఎం రవివర్మ, నగేష్, సీఓఓ అజీమ్, వినోద్‌రెడ్డి, కిరణ్, అనీన్, హెచ్ఓడీలు తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర ధరల పెరుగుదలపై బీఆర్ఎస్ మహిళా విభాగం మౌన ప్రదర్శన

ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

ఎల్బీనగర్ నవంబర్ 3 ప్రజా జ్యోతి : నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలను నిరసిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ ఎల్బీనగర్ బీఆర్ఎస్ మహిళా విభాగం ఆధ్వర్యంలో ఎన్టీఆర్ మార్కెట్ నుంచి ఎల్బీనగర్ చౌరస్తా వరకు మౌన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా 2023లో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఉన్న ధరలు, 2026లో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పెరిగిన ధరలను పోలుస్తూ రూపొందించిన పట్టికను మహిళా నాయకులు ప్రదర్శించారు. బియ్యం, వంటనూనె, గ్యాస్, పాలు, పప్పులు తదితర నిత్యావసర వస్తువుల ధరలు పెరగడంతో సామాన్య, మధ్యతరగతి కుటుంబాలపై ఆర్థిక భారం అధికమైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరు గ్యారంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయడంతో పాటు ధరలను నియంత్రించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ మహిళా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



కేఎల్‌హెచ్ క్యాంపస్‌కు 3.5 స్టార్ ఐఐసీ రేటింగ్



హైదరాబాద్, నవంబర్ 03 (ప్రజా జ్యోతి) : కేఎల్‌హెచ్ అజీజ్‌నగర్ క్యాంపస్‌కు 2024-25 సంవత్సరానికి కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖకు చెందిన ఇన్‌స్టిట్యూషన్స్ ఇన్నోవేషన్ కౌన్సిల్(ఐఐసీ) 3.5 స్టార్ రేటింగ్ లభించిందని కేఎల్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ వైస్ ప్రెసిడెంట్ కోనేరు లక్ష్మణ్ హవీష్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.రామకృష్ణ తోకలసి ఆయన మాట్లాడుతూ ఆవిష్కరణలు, స్టార్టప్‌లు, వ్యవస్థాపకత ప్రోత్సాహంలో చేసిన కృషికి ఈ గుర్తింపు దక్కిందన్నారు. క్యాంపస్ 150 పేటెంట్ సహాయక కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు హిల్‌సేఫ్ ప్రైవేట్ లిమిటెడ్, రోబోసేవక్ ప్రైవేట్ లిమిటెడ్, కాగ్నాలిస్ సొల్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్ వంటి స్టార్టప్‌లకు ప్రోత్సాహం అందించిందని తెలిపారు. భవిష్యత్తులో పరిశ్రమలు, ఇంక్యుబేషన్ కేంద్రాలు, ఆర్థిక సంస్థలతో భాగస్వామ్యాలను విస్తరించి విద్యార్థుల ఆవిష్కరణలకు మరింత ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు.

వన్ హెల్త్ డే సందర్భంగా సీఎంసి ఆధ్వర్యంలో నిఘా అవగాహన కార్యక్రమం





శేరిలింగంపల్లి, నవంబర్ 03 (ప్రజాజ్యోతి): మానవ ఆరోగ్యం, జంతు ఆరోగ్యం, పర్యావరణం పరస్పరం అనుసంధానమై ఉన్నాయనే అంశాన్ని ప్రజలకు తెలియజేస్తూ,వన్ హెల్త్ డే సందర్భంగా సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సంయుక్త పర్యవేక్షణ,అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది.మాంసం,పాల ఉత్పత్తుల సురక్షిత నిర్వహణ,పరిసరాల పరిశుభ్రత,అపరిశుభ్రత వల్ల తలెత్తే ఆరోగ్య ప్రమాదాల నివారణపై ఈ కార్యక్రమంలో దృష్టి సారించారు.సీఎంసి వెటర్నరీ, వైద్య, పారిశుధ్య విభాగాలు, మెట్రోపాలిటన్ సర్వైలెన్స్ యూనిట్ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాయి.ఇందులో భాగంగా అధికారులు 11 మాంసం దుకాణాలు,4 డెయిరీ ఫారాలను తనిఖీ చేశారు.పరిశుభ్రత, పారిశుధ్య పరిస్థితులు,జంతువుల ఆరోగ్యానికి సంబంధించిన అంశాలు, జంతు వ్యర్థాల నిర్వహణ, పారవేత విధానాలను పరిశీలించారు. అపరిశుభ్రమైన పరిస్థితులు, వ్యర్థాలను సరిగా పారవేయకపోవడం, మనుషులు--జంతువులు--పర్యావరణం మధ్య వ్యాధులు వ్యాపించే అవకాశాలు వంటి ప్రజారోగ్య ప్రమాదాలను అధికారులు పరిశీలించారు.అవసరమైన చోట సరిదిద్దాల్సిన చర్యలను గుర్తించి, పరిసరాల పరిశుభ్రతను పాటించాల్సిన అవసరాన్ని వివరించారు.మాంసం విక్రేతలు, డెయిరీ కార్మికులకు సురక్షితమైన నిర్వహణ పద్ధతులు, వ్యక్తిగత పరిశుభ్రత,పని ప్రదేశాలను శుభ్రంగా ఉంచడం, కలుషితాన్ని నివారించడం, వ్యర్థాలను సరైన విధంగా పారవేయడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు.ప్రజారోగ్యాన్ని కాపాడేందుకు నిర్దేశిత పరిశుభ్రతా ప్రమాణాలను పాటించాలని సూచించారు.వన్ హెల్త్ విధానం ప్రకారం మానవులు, జంతువులు, పర్యావరణం ఆరోగ్యం ఒకదానితో మరొకటి ముడిపడి ఉంటాయి.ఈ తరహా సమన్వయ నిఘా, అవగాహన కార్యక్రమాల ద్వారా ముందస్తు నివారణ చర్యలను బలోపేతం చేయడం, బాధ్యతాయుతమైన నిర్వహణ పద్ధతులను ప్రోత్సహించడం, ఆరోగ్యకరమైన పట్టణ వాతావరణాన్ని కల్పించడం సీఎంసి లక్ష్యంగా పెట్టుకుంది.

1.13 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్న ఎక్సైజ్ పోలీసులు

రూ. 18,730 నగదు స్వాధీనం



శేరిలింగంపల్లి,నవంబర్ 03 (ప్రజాజ్యోతి): దూలిపేట్ ఎక్సైజ్ స్టేషన్లోని బలరాం గల్లీలో గంజాయి అమ్మకాలు జరుపుతున్న ఇద్దరినీ ఎక్సైజ్ స్టేషన్ సీఐ ప్రవీణ్ కుమార్ సిబ్బంది అరెస్ట్ చేశారు.నిందితుల వద్ద 1.13 కేజీల గంజాయి తో పాటు గంజాయి అమ్మకాలు జరిపిన రూ.8,730 నగదును స్వాధీనం చేసుకున్నారని సీఐ తెలిపారు.ఈ కేసులో మంగళ్ హాట్ కు చెందిన హతఘాడే ఆమన్(43), సంతోష్ సింగ్ (42) లను అరెస్ట్ చేశారు.గంజాయిని పట్టుకున్న కేసులో సీఐ ప్రవీణ్ కుమార్, విప్లవ రెడ్డి తో పాటు వెంకన్న,జనార్ధన్, షబ్బీర్, రిజ్వాన్, నాగరాజు, సూర్య, పరమేశ్వరి, అనితలు ఉన్నారు.ందితులపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచారు.

సోనాలికా ఆల్‌టైమ్ రికార్డు: ఏప్రిల్--అక్టోబర్ 2026లో 1,21,148 ట్రాక్టర్ల విక్రయాలు



హైదరాబాద్ (ప్రజాజ్యోతి) భారతదేశంలో నంబర్ 1 ట్రాక్టర్ ఎగుమతి బ్రాండ్ అయిన సోనాలికా ట్రాక్టర్స్, 2026 ఏప్రిల్ నుంచి అక్టోబర్ వరకు మొత్తం 1,21,148 ట్రాక్టర్లను విక్రయించి ఇప్పటివరకు ఎన్నడూ లేని అత్యుత్తమ వై టి ఎం విక్రయాల రికార్డును సృష్టించింది. దేశీయ మార్కెట్‌లో కంపెనీ సాధించిన అసాధారణ వృద్ధి ఈ విజయానికి ప్రధాన కారణం. ఈ ఏడాది అత్యంత తక్కువ సమయంలోనే 1 లక్ష ట్రాక్టర్ల విక్రయాల మైలురాయిని సోనాలికా చేరుకుంది. సంస్థ తన 30వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటున్న ఈ ప్రత్యేక సంవత్సరంలో సాధించిన ఈ ఘనత, వ్యవసాయ రంగ భవిష్యత్తుపై కంపెనీకి ఉన్న దూరదృష్టిని, వృద్ధి పట్ల ఉన్న నిబద్ధతను ప్రతిబింబిస్తోంది. ఈ సందర్భంగా ఇంటర్నేషనల్ ట్రాక్టర్స్ లిమిటెడ్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ రామన్ మిట్టల్ మాట్లాడుతూ, ఏప్రిల్--అక్టోబర్ 2026 మధ్య 1,21,148 ట్రాక్టర్ల అత్యధిక విక్రయాలను నమోదు చేయడం మా 30 ఏళ్ల ప్రయాణంలో ఒక అద్భుతమైన మైలురాయి. వివిధ మార్కెట్లలో మేము నిర్మించుకున్న బలమైన వ్యాపార సామర్థ్యానికి ఇది నిదర్శనం. ఈ ఏడాది దేశీయ మార్కెట్‌లో అత్యంత వేగంగా 1 లక్ష ట్రాక్టర్ల విక్రయాలను సాధించడం మా విజయానికి ప్రధాన చోదకశక్తిగా నిలిచింది.

పెండింగ్ ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి

గడువు దాటిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

సరైన రసీదు, పరిష్కార ముగింపు ఉండాలి: సర్కిల్ 51 డీసీ చాముండేశ్వరి



కూకట్ పల్లి నవంబర్ 3 (ప్రజా జ్యోతి): ప్రజల నుంచి అందిన ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యాన్ని నివారించేందుకు ఆల్విన్ కాలనీ సర్కిల్--51లో మంగళవారం ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ (డీసీ) చాముండేశ్వరి ఆధ్వర్యంలో ఏఎంసీతో పాటు సర్కిల్‌కు చెందిన వివిధ శాఖల అధికారులు, సిబ్బందితో పెండింగ్‌లో ఉన్న ప్రజా ఫిర్యాదులపై సమీక్ష చేపట్టారు.ఈ సమావేశంలో ముఖ్యంగా నిర్ణీత గడువు (ఖూూూ) దాటిన ఫిర్యాదులపై ప్రత్యేకంగా చర్చించారు. గడువు ముగిసినా పరిష్కారం కాని ఫిర్యాదులన్నింటినీ తక్షణమే పరిశీలించి, ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని అధికారులకు ఆమె ఆదేశాలు జారీ చేశారు. ఫిర్యాదుదారులకు సరైన రసీదు అందించడంతో పాటు, పరిష్కరించిన ప్రతి ఫిర్యాదుకు సంబంధించిన వివరాలను స్పష్టంగా నమోదు చేయాలని సూచించారు. కేవలం ఫిర్యాదులను పరిష్కరించినట్లు నమోదు చేయడం కాకుండా, వాస్తవంగా సమస్యకు పరిష్కారం చూపిన తర్వాతే సంబంధిత ఫిర్యాదును ముగించాలని అధికారులకు స్పష్టం చేశారు.ప్రజలకు అందించే సేవల్లో జాప్యం లేకుండా, ప్రతి ఫిర్యాదుపై బాధ్యతాయుతంగా స్పందించాలని ఈ సందర్భంగా ఆమె అధికారులకు సూచించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారమే లక్ష్యంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని డీసీ ఆదేశించారు.

ట్రూ-అప్ ఛార్జీల విషయంలో... ప్రభుత్వ పునరాలోచించాలి

ట్రూ-అప్ ఛార్జీల పేరుతో కాంగ్రెస్ ప్రజలకు వాత పెడుతోంది

200 యూనిట్ల వరకు ఉచి విద్యుత్ అన్నారు.. ఇప్పడు ట్రూ-అప్ ఛార్జీల పేరుతో టోకరా వేస్తున్నారు.

ప్రజల జేబులకు చిల్లు పెట్టడమేనా ప్రజాపాలన? అంటే...?

ప్రభుత్వ ప్రతిపాదనలపై మంగళవారం బీజేపీ స్టేట్ ఎగ్జిక్యుటీవ్ మెంబర్ కీర్తిరెడ్డి ఫైర్



నమ్మి ఓట్లేసిన తెలంగాణప్రజలకు విద్యుత్ బిల్లులతో కాంగ్రెస్ పార్టీ ట్రూ-అప్ ఛార్జీల పేరుతో వాతలు పెడుతోందని ఆరోపించారు బీజేపీ స్టేట్ ఎగ్జిక్యుటీవ్ మెంబర్ జూటూరు కీర్తిరెడ్డి. నవంబర్ నుంచి తెలంగాణ విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ బిల్లుల్లో యూనిట్‌కు 30 పైసలు, డిసెంబర్ నుంచి 50 పైసల చొప్పున ట్రూ-అప్ ఛార్జీలు విధించనున్నట్లు వస్తున్న వార్తలపై మంగళవారం హైదరాబాద్ జూబ్లీహిల్స్ లో ఆమె స్పందించారు. ప్రజలకు ఇచ్చిన హామీలు మరిచిపోయి... ఇప్పుడు అదనపు భారీమోపుతోందని మండిపడ్డారు.

ఇది కరెక్ట్ కాదు...?

వైపు ఎల్‌నినో సమస్యతో ఇప్పటికే నిత్యావసర ధరలు పెరిగి ప్రజలు సతమతం అవుతుంటే.. మరోవైపు విద్యుత్ బిల్లుల రూపంలో సామాన్యుడిపై అదనపు భారం మోపుతోందని ఫైర్ అయ్యారామె. ట్రూ-అప్ ఛార్జీలు వసూలుకు విద్యుత్ నియంత్రణ మండలి అనుమతించడాన్ని ఆమె తప్పుబట్టారు. 2022-23, 2023-24 నుంచి పేరుకుపోయి.. 7,635.22 కోట్లు ట్రూ-అప్ ఛార్జీలను ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు. ప్రజలపై అదనపు భారాలు మోపడమేనా.. "ప్రజాపాలన" అంటే అని కీర్తిరెడ్డి నిలదీశారు.

ప్రభుత్వం పునరాలోచించుకోవాలి

ఇప్పటికైనా ఈ ట్రూ - అప్ ఛార్జీలు భరించాలని ప్రభుత్వమే ఆమె డిమాండ్ చేశారు కీర్తిరెడ్డి. సామాన్య, మధ్యతరగతి కుటుంబాలపై పడుతున్న అదనపు భారాన్ని తగ్గించే మార్గాలపై పునరాలోచించాలని సలహా ఇచ్చారు. లేకపోతే విద్యుత్ వినియోగదారులకు మద్దతుగా పోరాటం చేస్తామని స్పష్టం చేశారు.

చిల్కానగర్‌లో నూతన సీసీ రోడ్డు నిధులు కొరకు విన్నపం



ఉప్పల్,నవంబర్ 03,(ప్రజాజ్యోతి): ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డితో కలిసి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ చిలికానగర్ కుమ్మరి కుంటలో నూతన సీసీ రోడ్డు నిర్మాణం చేయాలని ఉప్పల్ జోనల్ కమిషనర్ రాధిక గుప్తా కు విజ్ఞప్తి చేయడం జరిగింది. అదేవిధంగా రోడ్డుకు మరోవైపు రెండు కాలనీల మధ్యలో ఉన్న రోడ్డు కనెక్టివిటీ కి అడ్డంగా నిర్మాణం చేస్తున్న ప్లాట్ ఓనర్ పై చర్యలు తీసుకోవాలని, గతంలో రోడ్డుకు స్థలం వదిలిపెట్టిన వ్యక్తి ఇప్పుడు కాంపౌండ్ వాల్ కట్టి రెండు కాలనీల మధ్యలో ఉన్న కనెక్టివిటీ కి అడ్డంగా నిర్మాణం చేస్తున్నాడని జోనల్ కమిషనర్ కు విన్నవించు కోవడం జరిగింది. సానుకూలంగా స్పందించిన జోనల్ కమిషనర్ టౌన్ ప్లానింగ్ ఇంజనీరింగ్ అధికారులను పంపించి తగు చర్యలు చేపడతానని హామీ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి,మాస శేఖర్ శ్యామ్,బంటి గౌడ్ మొదలగువారు పాల్గొన్నారు

నాచారం డివిజన్ అభివృద్ధికి మరో ముందడుగు

రూ.2.48 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



ఉప్పల్, నవంబర్ 03, (ప్రజాజ్యోతి): 1.హనుమాన్ నగర్: అంతర్గత నూతన బై లైన్ రోడ్ల నిర్మాణం -- రూ.39.30 లక్షలు. 2.సంస్కృతి హిల్స్ కాలనీ: నూతన గ్రౌండ్ ఫ్లోర్ కమ్యూనిటీ హాల్ నిర్మాణం -- రూ.44 లక్షలు. 3.భక్త సమాజం నుంచి జణూ బిల్డింగ్ వరకు: నూతన సీసీ రోడ్డు నిర్మాణం -- రూ.24.60 లక్షలు. 4.నూతన వార్డు కార్యాలయం నుంచి భక్త సమాజం వరకు: నూతన సీసీ రోడ్డు నిర్మాణం -- రూ.14.80 లక్షలు. 5.భవాని నగర్: మెయిన్ రోడ్డు నుంచి హనుమాన్ టెంపుల్ వరకు 600 యం యం డయా స్ట్రామ్ వాటర్ డ్రైన్ పైప్‌లైన్ నిర్మాణం -రూ.65 లక్షలు.6.శ్రీనగర్ కాలనీ: మెయిన్ రోడ్డులో నూతన సీసీ రోడ్డు నిర్మాణం - రూ.57.60 లక్షలు. నిధులు మంజూరు తో సంతోషించిన వివిధ కాలనీవాసులు ఎమ్మెల్యే గారికి శాలువాలతో సత్కరించడం జరిగింది. తొందరలోనే పటేల్ కుంట చెరువు కూడా సుందరీకరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సాయి జెన్ శేఖర్, మేడల మల్లికార్జున్ గౌడ్, ఏ ఈ సూరజ్ వర్క్ ఇన్స్పెక్టర్ రామారావు వివిధ కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు, స్థానిక నాయకులు, పాల్గొన్నారు.

అంతారం భూమి హద్దులు తేల్చండి!

సర్వే నం.156పై క్షేత్రస్థాయి విచారణ చేపట్టాలి

ప్రభుత్వ భూమా? పట్టా భూమా? స్పష్టత ఇవ్వండి

తహసీల్దార్‌కు అంతారం సర్పంచ్ జుట్టు రామస్వామి వినతి



చేవెళ్ల నవంబర్ 03(ప్రజా జ్యోతి): అంతారం గ్రామ పంచాయతీ పరిధిలోని సర్వే నం.156 భూమికి సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించాలని కోరుతూ గ్రామ సర్పంచ్ జుట్టు రామస్వామి తహసీల్దార్‌కు వినతి సమర్పించారు. గ్రామ పంచాయతీ పరిపాలనా అవసరాల దృష్ట్యా సదరు భూమిపై క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించి, హద్దులు నిర్ధారించడంతోపాటు రెవెన్యూ రికార్డుల వివరాలు అందజేయాలని కోరారు. ఈ సందర్భంగా జుట్టు రామస్వామి వినతిలో పేర్కొంటూ.. సర్వే నం.156లోని భూమి విస్తీర్ణం, స్వభావం, యాజమాన్య హక్కులకు సంబంధించిన వివరాలను పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. సదరు భూమి ప్రభుత్వ భూమా? లేక పట్టా భూమా? అనే విషయాన్ని అధికారిక రెవెన్యూ రికార్డుల ఆధారంగా నిర్ధారించాలని కోరారు. సంబంధిత రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సర్వే నంబరు హద్దులను పరిశీలించాలని సర్పంచ్ కోరారు. భూమికి సంబంధించిన నాలుగు వైపుల సరిహద్దులను గుర్తించి, ప్రస్తుతం ఏ అవసరాలకు వినియోగిస్తున్నారనే వివరాలను నమోదు చేయాలని విజ్ఞప్తి చేశారు. రికార్డుల్లో ఉన్న వివరాలను క్షేత్రస్థాయి పరిస్థితులతో సరిపోల్చి సమగ్ర నివేదిక అందజేయాలని కోరారు. గ్రామ పంచాయతీ పరిపాలనా అవసరాల కోసం సర్వే నం.156 భూమికి సంబంధించిన వాస్తవ పరిస్థితులు తెలుసుకోవడం అవసరమని సర్పంచ్ జుట్టు రామస్వామి పేర్కొన్నారు. భూమి హక్కులు, విస్తీర్ణం, హద్దుల విషయంలో ఎలాంటి సందిగ్ధతకు తావులేకుండా రెవెన్యూ అధికారులు సమగ్ర విచారణ జరిపి అధికారిక వివరాలు అందించాలని తహసీల్దార్‌ను కోరారు.

గ్రామదేవతల ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లపుడు ఉండాలి

ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి

కోడిచర్ల మైసమ్మ గుడిలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ప్రత్యేక పూజలు

పెంజర్ల ఉపసర్పంచ్ శాంతన్ రెడ్డి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు



కొత్తూరు నవంబర్ 03 (ప్రజా జ్యోతి) కొత్తూరు మండలం కోడిచెర్ల గ్రామంలోని ప్రసిద్ధ మైసమ్మ దేవాలయం వద్ద పెంజర్ల ఉపసర్పంచ్ శాంతన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పాల్గొన్నారు.ఈ సందర్భంగా మైసమ్మ అమ్మవారికి ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ప్రత్యేక పూజలు,అర్చనలు నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ..గ్రామదేవతల ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని,ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో విలసిల్లాలని,ఇలాంటి ధార్మిక కార్యక్రమాలు ప్రజలలో ఆధ్యాత్మిక భావనను పెంపొందిస్తాయని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో పెంజర్ల గ్రామ వార్డు సభ్యులు మామిడి భారతమ్మ,కాటం రమాదేవి, కంటికి మై బుజ్జి,కమ్మరి వేదంతా,చారి,షేక్ అర్బస్,మంద మాధవి,రాముట్ల రాములు,ఆకస్పల్లి మాధవి, మరియు దేశాల శారద,కోడిచర్ల ఉపసర్పంచ్ రాందాస్, నాయకులు బైగరి రాజు, జైపాల్,వనం జంగయ్య, పోచన్న,మంద శ్రీను,గోపాల్ నాయక్, మల్లేష్ యాదవ్,బిచ్యా నాయక్,సిద్దాపూర్ రమేష్, నరేందర్,రెడ్యా నాయక్,శివ చారి, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

దుర్గం చెరువు అంగన్వాడీ కేంద్రంలో టిఫిన్ కార్యక్రమం ప్రారంభం

గర్భిణులు, చిన్నారులకు పౌష్టికాహారం అందించడమే లక్ష్యం





మోమిన్ పెట్ నవంబర్ 3 (ప్రజా జ్యోతి) వికారాబాద్ జిల్లా, మోమిన్‌పేట్ మండల పరిధిలోని దుర్గం చెరువు గ్రామంలో మంగళవారం ఉదయం 9 గంటలకు అంగన్వాడీ కేంద్రంలో టిఫిన్ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లావణ్య మోహన్ ముఖ్యంగా పాల్గొని టిఫిన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రాల్లో గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించడం ఎంతో ముఖ్యమని తెలిపారు. చిన్నారుల ఆరోగ్యవంతమైన ఎదుగుదలకు పోషక విలువలతో కూడిన ఆహారం ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు.అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే ఆహార నాణ్యత, పరిశుభ్రత విషయంలో సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. గర్భిణీ స్త్రీలు కూడా పౌష్టికాహారాన్ని తీసుకుంటూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రటరీ లక్ష్మి, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు నాగలక్ష్మి, అంగన్వాడీ టీచర్లు మంగమ్మ, రాములమ్మ, ఆయాలు లక్ష్మి, అనసూయ, గర్భిణీ స్త్రీలు, చిన్నారుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

నేడు రంగన్న ఆత్మీయ సమ్మేళనం

కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు హాజరు కావాలి

డీసీసీ అధికార ప్రతినిధి రమాకాంత్ రెడ్డి,



ఇబ్రహీంపట్నం నవంబర్ 3 ప్రజాజ్యోతి: ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కోసం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి, ఈరోజు బొంగులూరు ఔటర్ రింగ్ రోడ్డు వద్ద ఉన్న ప్రమిద కన్వెన్షన్ హాల్ లో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు రమాకాంత్ రెడ్డి తెలిపారు. రోజు అంతా కార్యకర్తలకు ఎమ్మెల్యే అందుబాటులో ఉండడం జరుగుతుందని, కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు అందరూ పాల్గొని కష్టనష్టాలను వివరించి, వారి సమస్యలను పరిష్కరించడం కోసం కార్యకర్తల ఆత్మగౌరవాన్ని పెంచడం కోసం, ఎమ్మెల్యే రంగారెడ్డి నిర్వహించే ఈ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు అందరూ పాల్గొని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డీసీసీ అధికార ప్రతినిధి రమాకాంత్ రెడ్డి కోరారు..

జీటీ-50 ప్రో స్మార్ట్‌ఫోన్ విడుదల చేసిన ఇన్‌ఫినిక్స్



హైదరాబాద్, నవంబర్ 03 (ప్రజా జ్యోతి) : ఇన్‌ఫినిక్స్ ఇండియా తన నూతన గేమింగ్ స్మార్ట్‌ఫోన్ జీటీ-50 ప్రోను భారత మార్కెట్‌లో విడుదల చేసినట్లు ఇన్‌ఫినిక్స్ ఇండియా చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ మిరాజ్ గుప్తా మంగళవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఈ ఫోన్‌లో సెగ్మెంట్‌లోనే తొలిసారిగా హైడ్రోఫ్లో లిక్విడ్ కూలింగ్ సిస్టమ్, మీడియాటెక్ డిమెన్సిటీ 8400 అల్టిమేట్ ప్రాసెసర్, 144హెర్ట్స్ ఆమోలేడ్ డిస్‌ప్లే, 6500 ఎంఏహెచ్ బ్యాటరీ, డాల్బీ ఆటమ్స్ సాంకేతికతను అందించినట్లు చెప్పారు. గేమింగ్ నియంత్రణల కోసం ప్రెషర్-సెన్స్ జీటీ ట్రిగ్గర్స్ 2.0ను పొందుపరిచినట్లు తెలిపారు. జీటీ ఎన్ఎక్స్ కంట్రోలర్, జీటీ ఎన్ఎక్స్ స్టేషన్(డాక్), జీటీ మాగ్ ఛార్జ్ కూలర్ 2.0 వంటి ప్రత్యేక యాక్సెసరీలను కూడా పరిచయం చేసినట్లు తెలిపారు.


ఆగని అక్రమ నిర్మాణాలు

అక్రమ నిర్మాణాలకు అడ్డేది
ఇవి అక్రమ నిర్మాణాలు కావా?
అందినకాడికి దండుకోవడమేనా అధికార్ల పని
దండన పేరు పేరుతో దగా
సీజ్ పేరుతో బుజులు దులిపే ప్రయత్నం
ఇంచార్జిల ఇష్టరాజ్యం
ప్రజాధనం పందికొక్కుల పాలు
అధికారుల అండదండలు ఎవరికి?
ఉన్నత స్థాయి అధికారుల పర్యవేక్షణ ఏది?









కూకట్ పల్లి నవంబర్ 3(ప్రజా జ్యోతి):- ఆల్విన్ కాలనీ డివిజన్‌లో అక్రమ నిర్మాణాల వ్యవహారం రోజురోజుకూ చర్చనీయాంశంగా మారుతోంది. భవన నిర్మాణ నిబంధనలు ఉల్లంఘిస్తున్నారనే ఆరోపణలు, స్థానికుల ఫిర్యాదులు వినిపిస్తున్నా సంబంధిత అధికారుల చర్యలు మాత్రం ఆశించిన స్థాయిలో కనిపించడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అక్రమ నిర్మాణాలు కళ్లముందే సాగుతున్నా అడ్డుకునే బాధ్యత కలిగిన అధికారులు ఏం చేస్తున్నారన్న ప్రశ్నలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి.

నోటీసులకే పరిమితమైన చట్టం

నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు జరుగుతున్నాయనే సమాచారం ఉన్నప్పుడు ప్రారంభ దశలోనే ఎందుకు అడ్డుకోవడం లేదు? నిర్మాణం పూర్తయ్యే వరకు వేచి చూసి ఆ తర్వాత నోటీసులు ఇవ్వడం వెనుక ఆంతర్యమేమిటి? నోటీసులు జారీ చేయడం, జరిమానాలు విధించడం, సీజ్ చర్యలు చేపట్టడం వంటి ప్రక్రియలు కేవలం రికార్డులకే పరిమితమవుతున్నాయా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

సీజ్ పేరుతో సర్దుబాట్లా?

ఒకవైపు సీజ్ నోటీసులు.. మరోవైపు నిర్మాణాలు కొనసాగుతున్నాయనే ఆరోపణలు. నిజంగా సీజ్ చేస్తే పనులు ఎలా కొనసాగుతున్నాయి? సీజ్ చేసిన భవనాలపై పర్యవేక్షణ ఎవరిది? నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటున్నారా? లేక నోటీసులతోనే వ్యవహారాన్ని ముగిస్తున్నారా? ఈ ప్రశ్నలకు అధికారులు సమాధానం చెప్పాల్సి ఉంది.

ఇన్‌చార్జిల ఇష్టారాజ్యమేనా?

డివిజన్‌లో ఇన్‌చార్జి అధికారుల వ్యవహారశైలి, క్షేత్రస్థాయి పర్యవేక్షణపై కూడా ప్రశ్నలు తలెత్తుతున్నాయి. బాధ్యతలు ఎవరివి? పర్యవేక్షణ ఎవరిది? అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాల్సిన అధికారం ఎవరిది? ఒకరి మీద మరొకరు బాధ్యతలు నెట్టుకుంటే అక్రమాలను అరికట్టేది ఎవరి పని? న్యాయం చేసేదెవరు?

సామాన్యులకే చట్టాలా?

సామాన్యులు చిన్నపాటి నిర్మాణం చేపట్టినా నిబంధనల పేరుతో ప్రశ్నించే యంత్రాంగం, పెద్ద నిర్మాణాల విషయంలో ఎందుకు అదే వేగం చూపడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. చట్టం ముందు అందరూ సమానమేనన్న సూత్రం కేవలం మాటలకే పరిమితమవుతోందా? పలుకుబడి, ఆర్థిక బలం ఉన్నవారికి ప్రత్యేక మినహాయింపులున్నాయా?

ఉన్నతాధికారులకు సవాల్!

ఆల్విన్ కాలనీ డివిజన్‌లో అక్రమ నిర్మాణాలపై వస్తున్న ఫిర్యాదులను ఉన్నతాధికారులు తక్షణమే సమీక్షించాలి. ఇప్పటివరకు జారీ చేసిన నోటీసులు, సీజ్ చర్యలు, జరిమానాలు, తదుపరి చర్యలపై బహిరంగంగా వివరాలు వెల్లడించాలి. విధుల్లో నిర్లక్ష్యం వహించినట్లు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలి. అక్రమ నిర్మాణాలు ఆగకపోతే నోటీసులెందుకు? సీజ్ చేయలేకపోతే ఆ హడావుడి ఎందుకు? చట్టాన్ని అమలు చేయలేని అధికార యంత్రాంగం ప్రజలకు ఏం సమాధానం చెబుతుంది?

ఇది ప్రజల ప్రశ్న.. అధికారుల సమాధానం ఏమిటి? ప్రజాధనంతో నడిచే వ్యవస్థలో జవాబుదారీతనం ఎక్కడ?

విద్యుత్ ఎస్ ఈ, డి ఈ, ఏ ఈ అధికారులకు వినతి పత్రం

రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ రఫీక్



ఉప్పల్, నవంబర్ 03,(ప్రజాజ్యోతి) రామంతపూర్ డివిజన్ పరిధిలో ప్రమాదకరంగా మారిన విద్యుత్ స్తంభాలు, వేలాడుతున్న విద్యుత్ తీగలను వెంటనే సరిచేసి శాశ్వత పరిష్కారం చూపించవలసిందిగా విజ్ఞప్తి. విద్యుత్ శాఖ ఉప్పల్ సీనియర్ ఇంజనీర్ డివ్యూటీ ఇంజనీర్ అసిస్టెంట్ ఇంజనీర్ విద్యుత్ శాఖ అధికారులకు రామంతపూర్ డివిజన్ పరిధిలోని ఇంద్రానగర్ మెట్ల గల్లి, మసీదు గల్లి, ఇంద్రానగర్ జెండా ప్రాంతం, శ్రీ సత్యనారాయణ స్వామి దేవాలయం సమీపంలో ఉన్న ఇనుప విద్యుత్ స్తంభాలు ప్రమాదకరమైన స్థితిలో ఉన్నాయి,గాంధీనగర్ రాజేంద్రనగర్ నేతాజీ నగర్ లో ట్రాన్స్ఫారానికి చుట్టూ రక్షణ కవచనం ఏర్పాటు చేయాలి అదేవిధంగా ఓల్డ్ రామంత పూర్ ప్రాంతంలో కొన్ని విద్యుత్ స్తంభాలు వంగిపోయి ఉండటంతో పాటు, విద్యుత్ తీగలు కిందకు వేలాడుతూ ప్రజలకు తీవ్ర ప్రమాదకరంగా మారాయి. ఈ ప్రాంతాల్లో నిత్యం ప్రజలు, చిన్నపిల్లలు, వృద్ధులు రాకపోకలు సాగిస్తుంటారు. ఇలాంటి పరిస్థితుల్లో ఏదైనా ప్రమాదం జరిగితే ప్రాణనష్టం జరిగే అవకాశం ఉంది.విద్యుత్ శాఖ అధికారులు ఈ సమస్యను అత్యంత ప్రాధాన్యత గా పరిగణించి, వెంటనే సంబంధిత ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రమాదకరంగా ఉన్న ఇనుప విద్యుత్ స్తంభాలను తొలగించి కొత్త స్తంభాలను ఏర్పాటు చేయాలి.వంగిపోయిన విద్యుత్ స్తంభాలను వెంటనే సరిచేయాలి. కిందకు వేలాడుతున్న విద్యుత్ తీగలను క్రమబద్ధీకరించాలి.భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా శాశ్వత పరిష్కారం చూపించాలి.ప్రజల ప్రాణ భద్రతే ప్రథమ ప్రాధాన్యత. ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం కంటే, ప్రమాదం జరగకముందే అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని ఈ సమస్యలపై వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని రామంతపూర్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మహమ్మద్ రఫీక్ అన్నారు, ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు గంగపుత్ర భాస్కర్ ఆదినారాయణ గౌడ్ అబ్దుల్ మతిన్ తదితరులు పాల్గొన్నారు,

రాజా లింగం ఫేస్-2,శివదుర్గ కాలనీలకు మహర్దశ..

రూ.1.50 కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణం
మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ చేతుల మీదుగా శంకుస్థాపన



మేడిపల్లి,నవంబర్03(ప్రజాజ్యోతి) : బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని బోడుప్పల్,చెంగిచెర్ల డివిజన్లలో కాలనీల అభివృద్ధికి రూ.1.50 కోట్ల నిధులతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు.బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ చేతుల మీదుగా అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయి.బోడుప్పల్ డివిజన్ పరిధిలోని రాజా లింగం కాలనీ ఫేజ్-2లో రూ.90 లక్షల నిధులతో, చెంగిచెర్ల డివిజన్ పరిధిలోని శివదుర్గ కాలనీలో రూ.60 లక్షల నిధులతో సీసీ రోడ్ల నిర్మాణ పనులు చేపట్టనున్నారు. రెండు కాలనీల్లో రహదారుల అభివృద్ధికి చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా తోటకూర అజయ్ యాదవ్ మాట్లాడుతూ.. ప్రజల అవసరాలను గుర్తించి కాలనీల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే ప్రధాన లక్ష్యమని,రహదారుల సమస్యలను పరిష్కరిస్తూ అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బోడుప్పల్ మాజీ కార్పొరేటర్ పొగుల నర్సింహారెడ్డి,బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,ప్రధాన కార్యదర్శి కుర్రి మహేష్, అసర్ల బీరప్ప,వైస్ ప్రెసిడెంట్ రసాల కుమార్ యాదవ్,మాజీ కార్పొరేటర్లు బింగి జంగయ్య యాదవ్,కొత్త చందర్ గౌడ్, కిరణ్ కుమార్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు కుర్రి శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

మీ ఓటు మీ హక్కు మీ గొంతుక కు గుర్తింపు

ముమ్మరంగా పట్టభద్రుల ఓటర్ నమోదు .
రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్

ఉప్పల్, నవంబర్ 03,(ప్రజాజ్యోతి) ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో బీరప్ప గడ్డ డివిజన్లోని సెయింట్ మార్క్ స్కూల్లో ఎమ్మెల్సీ ఓటర్ అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ప్రశాంత్ నగర్ లోని సెయింట్ మార్క్ స్కూల్ ప్రాంగణంలో స్కూల్ టీచర్ల తో సమావేశం ఏర్పాటు చేసి గ్రాడ్యుయేషన్ పూర్తి అయిన టీచర్స్ అందరికి గ్రాడ్యుయేట్ ఎన్రోల్మెంట్స్ లో వారి పేరును నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు అనంతరం ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని ముఖ్యంగా పట్ట బద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో విద్యావంతులు భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని పట్టభద్రుల ఓటు కేవలం ఒక ఎన్నికకు సంబంధించినది మాత్రమే కాదని విద్యావంతుల ఆలోచనలు, యువత ఆకాంక్షలు ,నిరుద్యోగ సమస్యలు, విద్యారంగం అభివృద్ధి వంటి అనేక అంశాలకు ప్రాధాన్యత కల్పించే ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగమని అన్నారు. విద్యావంతులైన పట్టభద్రులు తమ హక్కులపై అవగాహన కలిగి ఉండాలని ప్రజాస్వామ్య పరిరక్షణలో బాధ్యతగా వ్యవహరించాలని విద్యా, ఉపాధి, నిరుద్యోగ సమస్యలు యువతకు అవకాశాలు ప్రజా సమస్యల పరిష్కారం వంటి అంశాలపై తమ అభిప్రాయాలను ప్రజాస్వామ్య పద్ధతులు వ్యక్త పరిచేందుకు ఓటు హక్కు ఒక ముఖ్యమైన సాధన అని



పేర్కొన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొక్కొండ జగన్, ముద్ద శ్రీనివాస్ యాదవ్ బాలకృష్ణ గౌడ్, కోలూరి శ్యామ్, బంటి గౌడ్, మొదలగువారు పాల్గొన్నారు.

జిఎస్ఎంఏ బోర్డు ఛైర్మన్ గా గోపాల్ విట్టల్

రాల్ఫ్ ముపితా మరియు మార్గెరిటా డెల్లా వల్లే 2028 చివరి వరకు సహ-డిప్యూటీ ఛైర్‌లుగా కొనసాగనున్నారు

శేరిలింగంపల్లి,నవంబర్ 03 (ప్రజాజ్యోతి): జిఎస్ఎంఏ డైరెక్టర్ల బోర్డు,గోపాల్ విట్టల్‌ను రాబోయే 2027-2028 బోర్డు పదవీకాలానికి, అంటే డిసెంబర్ 2028 వరకు, ఛైర్‌గా తిరిగి ఎన్నుకుంది.విట్టల్ 2025 నుండి ఛైర్‌గా సహా, జిఎస్ఎంఏ బోర్డులో 10 సంవత్సరాలు పనిచేశారు.జి ఎస్ఎంఎ ఛైర్‌గా,విట్టల్ ఈ సంస్థ యొక్క వ్యూహాత్మక దిశను పర్యవేక్షిస్తారు.ఈ సంస్థ విస్తృత మొబైల్ ఎకోసిస్టమ్‌లోని ప్రపంచ మొబైల్ ఆపరేటర్లు,కంపెనీలకు ప్రాతినిధ్యం వహిస్తుంది.జి ఎస్ఎంఎ బోర్డు,తిరిగి ఎన్నికైన రాల్ఫ్ ముపితతో పాటు,మార్గెరిటా డెల్లా వల్లేను సహ-డిప్యూటీ ఛైర్‌గా కూడా ఎన్నుకుంది. జిఎస్ఎంఎ బోర్డు ఛైర్మన్‌గా రెండోసారి తిరిగి ఎన్నికైనందుకు నేను గౌరవంగా భావిస్తున్నాను. ఒక పరిశ్రమగా,మనం ఒక కొత్త శకంలోకి ప్రవేశిస్తున్నాము. ఇందులో అధునాతన నెట్‌వర్క్‌లు,ఏఐ ఓపెన్ డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లు గణనీయమైన ఆర్థిక సామాజిక విలువను సృష్టించగలవు.భద్రతే మా ప్రధాన ప్రాధాన్యత. నేడు పెరిగిన ముప్పుల దృష్ట్యా దేశాలను సురక్షితంగా ఉంచడం, పెరుగుతున్న స్కామ్‌ల బెడద నుండి వినియోగదారులను సురక్షితంగా ఉంచడం,పరిశ్రమను సుస్థిరంగా నిలబెట్టడం ద్వారా దానిని సురక్షితంగా ఉంచడం,తద్వారా అది సాంకేతికతలో భవిష్యత్ దృష్టితో కూడిన పెట్టుబడులను కొనసాగించి,ప్రపంచంలోని అన్ని ప్రాంతాలలో అత్యుత్తమ మౌలిక సదుపాయాలను నిర్మించగలదు.జిఎస్ఎంఏ బృందంతో,నా తోటి బోర్డు సభ్యులతో కలిసి ఈ ముఖ్యమైన పనిని కొనసాగించడానికి నేను ఎదురుచూస్తున్నాను.మా సహ-డిప్యూటీ ఛైర్మన్‌లు రాల్ఫ్ ముపిత,మార్గెరిటా డెల్లా వల్లేలతో కలిసి పనిచేయడానికి కూడా నేను ఎదురుచూస్తున్నాను.మేము ఈ అజెండాను ముందుకు తీసుకువెళ్లే క్రమంలో వారి అనుభవం, భౌగోళిక పరిధి,అంతర్దృష్టి మాకు గొప్ప బలంగా ఉంటాయి,అని గోపాల్ విట్టల్ అన్నారు.విట్టల్, వినియోగదారుల సంఖ్య పరంగా ప్రపంచంలో రెండవ అతిపెద్ద మొబైల్ ఫోన్ ఆపరేటర్ అయిన భారతి ఎయిర్‌టెల్ యొక్క ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్.ఆయన భారతి ఎయిర్‌టెల్,దాని అనుబంధ సంస్థలను పర్యవేక్షిస్తూ, డిజిటల్,టెక్నాలజీ, నెట్‌వర్క్ వ్యూహం, సేకరణ,ప్రతిభ వంటి రంగాలలో గ్రూప్ వ్యూహాన్ని సమన్వయాన్ని ముందుకు నడిపిస్తారు.ఆయన ఎయిర్‌టెల్ ఆఫ్రికా,ఎయిర్‌టెల్ పేమెంట్స్ బ్యాంక్‌కు నాన్-ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా,బీటీ గ్రూప్ బోర్డులో నాన్-ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా కూడా ఉన్నారు.ఆయన నాయకత్వంలో,ఎయిర్‌టెల్ మొబైల్, హోమ్స్, బీ2బీ,డిజిటల్ సర్వీసెస్ రంగాలలో విజయవంతమైన పోర్ట్‌ఫోలియోను నిర్మించి,ప్రపంచంలోనే అత్యంత తీవ్రమైన పోటీ ఉన్న టెలికాం మార్కెట్లలో ఒకదానిలో జీవితకాలంలోనే అత్యధిక ఆదాయ మార్కెట్ వాటాను సాధించింది. రాల్ఫ్ ముపితా, గతంలో గ్రూప్ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్‌గా పనిచేసి, సెప్టెంబర్ 2020 నుండి ఎంటిఎన్ గ్రూప్ యొక్క గ్రూప్ ప్రెసిడెంట్,సీఈవో గా ఉన్నారు. ఆయన ఏప్రిల్ 2025 నుండి జిఎస్ఎంఏ యొక్క డిప్యూటీ ఛైర్‌గా ఉన్నారు. మరియు సుస్థిర అభివృద్ధి కోసం బ్రాడ్‌బ్యాండ్ కమిషన్‌లో కమిషనర్‌గా,అలాగే యుటిఐ యొక్క ఏఐ ఫర్ గుడ్ గ్లోబల్ కమిషన్ వ్యవస్థాపక కమిషనర్‌గా ఉన్నారు.ఆఫ్రికా అంతటా కనెక్టివిటీ,ఫిన్‌టెక్, డిజిటల్ మౌలిక సదుపాయాల అవకాశాలను పెంచడంపై దృష్టి సారించిన ఎంటిఎన్ వ్యూహం: యాంబిషన్ 2030కి ముపితా నాయకత్వం వహిస్తున్నారు.మార్గెరిటా డెల్లా వల్లే 2018 నుండి గ్రూప్ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్‌గా పనిచేసిన తర్వాత,జనవరి 2023 నుండి వొడాఫోన్ గ్రూప్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా ఉన్నారు.ఆమె వొడాఫోన్‌ను మరింత సరళమైన,బలమైన వ్యాపారంగా మార్చడంలో నాయకత్వం వహించారు.

ఉప్పల్ డివిజన్ చర్చ్ కాలనీలో నిర్వహించిన అల్ సోల్స్ డే కార్యక్రమం

ముఖ్య అతిథిగా మందముల పరమేశ్వర్ రెడ్డి

ఉప్పల్, నవంబర్ 03,(ప్రజాజ్యోతి): ఉప్పల్ డివిజన్ చర్చ్ కాలనీలో నిర్వహించిన అల్ సోల్స్ డే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి,మన మధ్య లేని కుటుంబ సభ్యులు, బంధుమిత్రులను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పించారు. మరణించిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు దేవుడు మనోధైర్యం, ధైర్యసాహసాలు ప్రసాదించాలని ప్రార్థించారు."మన జీవితాల్లో చెరగని ముద్ర వేసి వెళ్లిపోయిన వారిని స్మరించుకోవడం మన బాధ్యత. వారి జ్ఞాపకాలు ఎల్లప్పుడూ మన హృదయాలలో చిరస్థాయిగా నిలిచి ఉంటాయి" అని పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో చర్చి ఫాదర్ అంబ్రోస్ చర్చి కాలనీ అధ్యక్షులు జాన్ విల్సన్ శ్రీ రమణ పురం అధ్యక్షులు రత్నారెడ్డి , చర్చి కాలనీ ఉపాధ్యక్షులు ప్రవీణ్ కుమార్ భాస్కర్, ఆంథోనీ రెడ్డి , రాయన్న , చిన్నారావు , డేవిడ్ విజయ్,కార్తీక్, జ్ఞాన్ రెడ్డి, వినోద్ , వినయ్, రాజు, జార్జ్ కిరణ్,సుధాకర్ , లూర్డ్ రెడ్డి బల్తా రెడ్డి, రాజు, మర్రెడ్డి, థామస్ , బాల షోరెడ్డి, బాలస్వామి ,సతీష్, రాజు ఆరోగ్య మేరీ, రోజ్ మేరీ తదితరులు పాల్గొన్నారు



గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ నమోదు ప్రక్రియపై అవగాహన సదస్సు

ప్రత్యేక హెల్ప్ డెస్క్ నిర్వహణ

ఉప్పల్,నవంబర్ 03,(ప్రజాజ్యోతి): ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు, బీరప్పగడ్డ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆకిటి ఆగం రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం బీరప్పగడ్డ డివిజన్ పరిధిలోని ఎస్‌బీహెచ్ కాలనీలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ నమోదు ప్రక్రియపై అవగాహన కార్యక్రమంతో పాటు ప్రత్యేక హెల్ప్ డెస్క్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా హెల్ప్ డెస్క్‌కు విచ్చేసిన పలువురు గ్రాడ్యుయేట్లకు ఓటర్ నమోదు ప్రక్రియ, అవసరమైన ధ్రువపత్రాలు దరఖాస్తు విధానం గురించి వివరించి, ఓటర్లుగా నమోదు చేసుకునేందుకు సహకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు గ్రాడ్యుయేట్లు, ప్రభుత్వ ఉద్యోగులు ప్రైవేట్ రంగ ఉద్యోగులు పాల్గొని తమ ఓటు నమోదు చేసుకున్నారు. అదేవిధంగా బీరప్పగడ్డ డివిజన్ పరిధిలోని సెయింట్ మర్త్ హైస్కూల్ ఉపాధ్యాయులను కలిసి, అర్హులైన ప్రతి ఒక్కరూ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరడం జరిగింది. అలాగే కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి సామ రామ్మోహన్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆకిటి ఆగం రెడ్డి మాట్లాడుతూ



గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ నమోదు ప్రక్రియకు నవంబర్ 6వ తేదీ చివరి గడువు కావడంతో, అర్హులైన ప్రతి ఒక్కరూ గడువులోగా తమ ఓటును నమోదు చేసుకోవాలని కోరారు. బీరప్పగడ్డ డివిజన్‌లో ఓటర్ నమోదు ప్రక్రియపై మరింత అవగాహన కల్పించేందుకు మంగళవారం నుంచే ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని కూడా ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు ఇతరులు:కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులూ బజారు జగన్నాథ గౌడ్, టీపీసీసీ ఎస్సీ సెల్ కార్యదర్శి సందీప్, భూషణ్, డీసీసీ వైస్ ప్రెసిడెంట్ బొట్టు రాజేష్, పల్లె రమేష్, శ్రవణ్ , బొల్లమల్ల యాదయ్య, జగదీష్ ముదిరాజ్, విష్ణు, పిట్టల సాయిలు, రాము, విజయ్, తూర్పాటి జంగయ్య, గవ్వల సంతోష్, షఫీం, సోను, గీత, ప్రణవి, ఈశ్వరి , సంపూర్ణ, ఉష, రేవతి, సబియా, రిజ్వాన్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి గ్రాడ్యుయేట్ ఓటరుగా నమోదు కావాలి -- ప్రజాస్వామ్య బలోపేతంలో భాగస్వాములు కావాలి!

గ్రాడ్యుయేట్ల గొంతుకగా కాంగ్రెస్ అభ్యర్థి సామ రామ్మోహన్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించుకుందాం!

ఇంటిగ్రేటెడ్ స్కూల్ భూములకు రైతులకు వెంటనే పరిహారం చెల్లించాలి!

యాలాల్ సెప్టెంబర్3 ప్రజా జ్యోతి 9వ రోజుకు చేరిన రైతుల రిలే నిరాహార దీక్షలు రైతుల సహనాన్ని పరీక్షించవద్దు.. న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదు -- యు.బుగ్గప్ప హెచ్చరిక యాలాల్ మండలంలోని ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం కోసం రైతుల నుంచి సేకరించిన భూములకు ఇప్పటివరకు పరిహారం చెల్లించకపోవడాన్ని నిరసిస్తూ రైతులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు తొమ్మిదవ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా రైతుల దీక్షలకు మద్దతు తెలిపిన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు యు.బుగ్గప్ప మాట్లాడుతూ.. రైతుల అంగీకారం, చట్టబద్ధమైన ప్రక్రియ, న్యాయమైన పరిహారం వంటి అంశాలను పక్కనపెట్టి భూములు తీసుకోవడం అన్యాయమని అన్నారు. భూమినే నమ్ముకొని జీవిస్తున్న రైతులకు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం రైతులకు న్యాయమైన పరిహారం, పునరావాసం కల్పించాల్సి ఉందని, ఆ చట్టంలోని నిబంధనలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. పాఠశాల నిర్మాణం పేరుతో రైతుల జీవితాలను రోడ్డున పడేయడం సమంజసం కాదన్నారు.



ప్రభుత్వానికి మా హెచ్చరిక ఏమిటంటే..

రైతుల సమస్యను ఇకనైనా నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే స్పందించాలి. రైతులతో చర్చలు జరిపి, వారి భూములకు న్యాయమైన పరిహారం చెల్లించాలి. లేకపోతే ఈ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తాం. రైతుల ఐక్య పోరాటాన్ని అణచివేయాలని చూస్తే ప్రజా ఆగ్రహాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వీక్రాం జిల్లా నాయకులు మహేందర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బి. చంద్రయ్య,బాలరాజ్, వెంకటయ్య, చంద్రమ్మ,బాలమ్మ, తదితరులు పాల్గొన్నారు..

మలక్‌పేట్‌లో కత్తితో దాడి చేసి మహిళపై హత్యాయత్నం, సెల్‌ఫోన్ దోపిడీ

ముగ్గురు నిందితుల అరెస్ట్.. 25 సెల్‌ఫోన్లు, మూడు ద్విచక్ర వాహనాలు, కత్తి స్వాధీనం

ఏ-1పై 59, ఏ-2పై 39 క్రిమినల్ కేసులు ఉన్నట్లు పోలీసుల వెల్లడి

హైదరాబాద్, నవంబర్ 3 (ప్రజా జ్యోతి): మలక్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గడ్డిఅన్నారం పోచమ్మ బస్తీలో మహిళపై కత్తితో దాడి చేసి, సెల్‌ఫోన్ దోపిడీ చేసిన ఘటనలో ముగ్గురు నిందితులను మలక్‌పేట్ పోలీసులు, కమిషనర్ టాస్క్‌ఫోర్స్ బృందం సంయుక్తంగా అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి బాధితురాలికి చెందిన వన్‌ప్లస్ సెల్‌ఫోన్‌తో పాటు వివిధ కంపెనీలకు చెందిన మరో 22 సెల్‌ఫోన్లు, మూడు ద్విచక్ర వాహనాలు, నేరానికి ఉపయోగించినట్లు భావిస్తున్న స్టీల్ కత్తిని స్వాధీనం చేసుకున్నారు.

ఘటన వివరాలు:

ఈ నెల 27వ తేదీన సాయంత్రం 4:30 నుంచి 5 గంటల మధ్య గడ్డిఅన్నారం పోచమ్మ బస్తీలో నివాసం ఉంటున్న ఓ మహిళ ఇంట్లోకి గుర్తుతెలియని వ్యక్తి తప్పుడు కారణం చెప్పి ప్రవేశించాడు. అనంతరం ఆమెపై కత్తితో దాడి చేసి తీవ్రంగా గాయపరిచి, ఆమెకు చెందిన వన్‌ప్లస్ సెల్‌ఫోన్‌ను అపహరించి అక్కడి నుంచి పరారయ్యాడు. తీవ్రంగా గాయపడిన బాధితురాలిని చికిత్స నిమిత్తం మలక్‌పేట్‌లోని యశోద ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. సాక్షులను విచారించడంతో పాటు పరిసర ప్రాంతాల్లోని సీసీటీవీ ఫుటేజీలను పరిశీలించి, సాంకేతిక ఆధారాలతో ప్రధాన నిందితుడిని గుర్తించారు. ఈ క్రమంలో నవంబర్ 2వ తేదీన సాయంత్రం 4:15 గంటలకు గడ్డిఅన్నారం ఎక్స్‌రోడ్డు వద్ద వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా ప్రధాన నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. అతని విచారణలో దొంగిలించిన



సొత్తును స్వీకరించడం, విక్రయించడం, తరలించడం వంటి కార్యకలాపాల్లో పాల్గొన్న మరో ఇద్దరు నిందితులను కూడా గుర్తించి అరెస్ట్ చేశారు.

అరెస్టయిన నిందితులు:

కేసరి మణికంఠ అలియాస్ మున్నా, మణి, 27 సంవత్సరాలు, ఆటో డ్రైవర్, సికింద్రాబాద్.

నారపోగు వంశీకృష్ణ అలియాస్ నల్లి ఏ వంశీ, 28 సంవత్సరాలు, ఆటో డ్రైవర్, సికింద్రాబాద్.

అజయ్ కుమార్ అలియాస్ అజయ్, 28 సంవత్సరాలు, సేల్స్‌మన్, సికింద్రాబాద్.

స్వాధీనం చేసుకున్న సొత్తు:

బాధితురాలికి చెందిన ఒక వన్‌ప్లస్ సెల్‌ఫోన్.

వివిధ కంపెనీలకు చెందిన మరో 22 సెల్‌ఫోన్లు.

చోరీ కేసులతో సంబంధం ఉన్న మూడు ద్విచక్ర వాహనాలు.

నేరానికి ఉపయోగించినట్లు భావిస్తున్న ఒక స్టీల్ కత్తి.

మొత్తంగా 23 సెల్‌ఫోన్లు, మూడు ద్విచక్ర వాహనాలు, ఒక కత్తిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

నిందితుల నేర చరిత్ర:

పోలీసుల దర్యాప్తులో ఏ-1 కేసరి మణికంఠపై గతంలో హైదరాబాద్ నగరంతో పాటు తెలంగాణలోని వివిధ ప్రాంతాల్లో సుమారు 59 క్రిమినల్ కేసులు నమోదైనట్లు వెల్లడైంది. ఏ-2



నారపోగు వంశీకృష్ణపై సుమారు 39 క్రిమినల్ కేసులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. వీరిపై హైదరాబాద్ నగరంలోని పలు పోలీస్ స్టేషన్లతో పాటు సూర్యాపేట, నల్గొండ, మిర్యాలగూడ తదితర ప్రాంతాల్లో కూడా కేసులు నమోదైనట్లు గుర్తించారు. అలాగే సరూర్‌నగర్, చైతన్యపురి, చిలకలగూడ, మలక్‌పేట్, ఉప్పల్, గోపాలపురం పోలీస్ స్టేషన్ల పరిధుల్లో నమోదైన ఆస్తి సంబంధిత నేరాలతోనూ నిందితులకు సంబంధం ఉన్నట్లు దర్యాప్తులో వెల్లడైంది. స్వాధీనం చేసుకున్న సొత్తును సంబంధిత పోలీస్ స్టేషన్ల ద్వారా ధృవీకరించే ప్రక్రియ కొనసాగుతోంది. నిందితులు మరిన్ని నేరాలకు పాల్పడ్డారా అనే కోణంలో పోలీసులు తదుపరి దర్యాప్తు చేపట్టారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు మేడిపల్లి విద్యార్థుల ఎంపిక..

క్రీడా రంగంలో సత్తాచాటిన మేడిపల్లి హైస్కూల్ విద్యార్థులు



మేడిపల్లి,నవంబర్03(ప్రజా జ్యోతి) : క్రీడా రంగంలో మేడిపల్లి హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటుతూ ఘన విజయాలు సాధించారు.రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు జె.మహేందర్,బి. గణేష్ అదేవిధంగా జిల్లా స్థాయి క్రీడా పోటీలు లాంగ్ జంప్ లో హర్షద్ ద్వితీయ స్థానం సాధించి రజత పతకాన్ని కైవసం చేసుకోగా,వెన్నెల 100 మీటర్ల పరుగు పందెంలో,మేఘన 400 మీటర్ల పరుగు పందెంలో తృతీయ స్థానాలు సాధించి కాంస్య పతకాలు పొందారు.విద్యార్థుల విజయాల పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్. సత్యప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు.విద్యార్థులను నిరంతరం ప్రోత్సహిస్తూ వారి ప్రతిభను వెలికితీసేందుకు కృషి చేసిన ఆంగ్ల ఉపాధ్యాయిని విజయలక్ష్మితో పాటు పాఠశాల సిబ్బందిని అభినందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది విజేతలైన విద్యార్థులను అభినందించారు.రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన మహేందర్,గణేష్ మరింత మెరుగైన ప్రదర్శనతో విజయం సాధించాలని ఆకాంక్షించారు.అలాగే జిల్లా స్థాయిలో పతకాలు సాధించిన హర్షద్,వెన్నెల,మేఘనలను అభినందిస్తూ భవిష్యత్తులో విద్యతో పాటు క్రీడల్లోనూ మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

సొంత ఖర్చులతో బోరు వేయించిన సర్పంచ్!

కిష్టాపురం నీటి సమస్యపై పి. అశోక్ చొరవ

గ్రామస్థుల విజ్ఞప్తికి వెంటనే స్పందన



చేవెళ్ల నవంబర్ 03(ప్రజా జ్యోతి): కిష్టాపురం గ్రామంలో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు నాంచేరి గ్రామపంచాయతీ సర్పంచ్ పి. అశోక్ ముందుకొచ్చారు. చేవెళ్ల మండలంలోని నాంచేరి గ్రామపంచాయతీ పరిధి కిష్టాపురం గ్రామంలో నీటి ఎద్దడి ఉందని స్థానికులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన సర్పంచ్ తన సొంత నిధులతో బోరు వేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... గ్రామ సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి ప్రజాసేవ చేస్తానని తెలిపారు. గ్రామస్థుల అవసరాన్ని గుర్తించి సొంత డబ్బులతో బోరు వేయించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పూర్ణచందర్, వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఎస్‌కేఎస్ ఫోర్క్‌లిఫ్ట్ సర్వీసెస్ నూతన ప్రారంభం

ముఖ్యఅతిథి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





ఉప్పల్, నవంబర్ 03,(ప్రజాజ్యోతి): పారిశ్రామిక రంగ అభివృద్ధికి, వ్యాపార విస్తరణకు నూతన సంస్థలు దోహదపడాలి: ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చర్లపల్లి పారిశ్రామికవాడలో ఎస్‌కేఎస్ ఫోర్క్‌లిఫ్ట్ సర్వీసెస్ నూతన కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమం మంగళవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పారిశ్రామిక రంగంలో వస్తున్న నూతన అవకాశాలను యువ పారిశ్రామిక వేత్తలు అందిపుచ్చుకోవాలని, నూతన వ్యాపార సంస్థలు ఏర్పాటు చేస్తూ ఉపాధి అవకాశాల కల్పనకు కృషి చేయాలని ఆకాంక్షించారు.పారిశ్రామిక వాడల్లో వ్యాపార సంస్థల అభివృద్ధి స్థానిక ఆర్థిక వ్యవస్థకు మరింత బలాన్ని చేకూరుస్తుందని పేర్కొన్నారు. ఎస్‌కేఎస్ ఫోర్క్‌లిఫ్ట్ సర్వీసెస్ సంస్థ క్లూగాంగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌కు అధీకృత డీలర్‌గా మెటీరియల్ హ్యాండ్లింగ్ రంగంలో సేవలు అందించడం అభినందనీయ మని తెలిపారు. సంస్థ యాజమాన్యం నాణ్యమైన సేవలతో వినియోగదారుల నమ్మకాన్ని సంపాదించి మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు వినియోగదారులు, వ్యాపార భాగస్వాములు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

నిర్ణయించిన ధరలకే బియ్యం విక్రయించాలి-అధిక ధరలు వసూలు చేస్తే కఠిన చర్యలు

అదనపు కలెక్టర్(సివిల్ సప్లయస్) డి.విజయేంధర్ రెడ్డి





ఉప్పల్, నవంబర్ 03,(ప్రజాజ్యోతి):
తెలంగాణ రాష్ట్రంలో వివిధ రకాల బియ్యం విక్రయ ధరలు ఈక్రింది విధంగా ప్రభుత్వం

నిర్ణయించిన గరిష్ట విక్రయ ధరలు:
తెలంగాణ బీపీటీ బియ్యం: కిలో రూ. 66
తెలంగాణ సోనా బియ్యం: కిలో రూ. 74
తెలంగాణ శ్రీరామగోల్డ్ బియ్యం: కిలో రూ. 79

రైస్ మిల్లర్లు, రైస్ ట్రేడర్లు, హోల్‌సేల్ డిపో నిర్వాహకులు, రిటైలర్లు నిర్ణయించిన గరిష్ట ధరలకు మించకుండా బియ్యం విక్రయించాలని సూచించారు. వినియోగదారుల నుంచి నిర్ణయించిన ధరల కంటే అధిక మొత్తాన్ని వసూలు చేయరాదని స్పష్టం చేశారు.
నిర్ణయించిన ధరలకు విరుద్ధంగా అధిక ధరలకు బియ్యం విక్రయించినట్లు గుర్తించిన పక్షంలో, సంబంధిత వ్యాపారులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఇంత వరకు జిల్లాలో 10 క్రిమినల్ కేసులు రిజిస్టర్ చేయబడినవి. జిల్లా సరఫరల అధికారి, సివిల్ సప్లై అధికారులు ప్రతి రోజు తనిఖి లు చేయచున్నారు.
ప్రజలకు న్యాయమైన ధరలకు బియ్యం అందేలా సంబంధిత వ్యాపారులు నిర్ణయాలను తప్పనిసరిగా పాటించాలని కోరారు.అదే విధంగా ప్రతి రిటైల్ హోల్ సేల్ వ్యాపారి వారి షాప్ ముందు ఈ క్రింది విధంగా బ్యానర్ డిస్ప్లే చేయాలి. అదనపు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

విద్యుత్ సమస్యలు పరిష్కరించాలి

14వ వార్డు ప్రజల ఇబ్బందులపై అధికారులకు కౌన్సిలర్ వినతి

వినియోగదారుల దినోత్సవం సందర్భంగా వినతిపత్రం అందజేత

చేవెళ్ల నవంబర్ 03(ప్రజా జ్యోతి): 14వ వార్డులో నెలకొన్న విద్యుత్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించి వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలని కౌన్సిలర్ మద్దెల శ్రీనివాస్ విద్యుత్ శాఖ అధికారులను కోరారు. వినియోగదారుల దినోత్సవం సందర్భంగా చేవెళ్ల సబ్‌స్టేషన్‌లో అధికారులను కలిసి వినతిపత్రం అందజేశారు. వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్ ఇబ్బందులను వివరించి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాలు తలెత్తకుండా, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరారు. కార్యక్రమంలో ఏడీఈ సాయినాథ్, ఏఈ రాజేందర్, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.



విద్యుత్ వినియోగదారుల సమస్యలను వారంలో పరిష్కరిస్తాం.

హబ్సిగూడ సర్కిల్ ఎస్ ఈ వెంకన్న.



ఉప్పల్, నవంబర్ 03,(ప్రజాజ్యోతి): విద్యుత్ వినియోగదారులు ఫిర్యాదు చేసిన వారంలో సమస్యలను పరిష్కరిస్తామని హబ్సిగూడ సర్కిల్ ఎస్ ఈ వెంకన్న తెలిపారు. ఉప్పల్లోని హబ్సిగూడ సర్కిల్ విద్యుత్ కార్యాలయంలో మంగళవారం విద్యుత్ వినియోగదారుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ ఇ వెంకన్న మాట్లాడుతూ ఎల్ ని నో ప్రభావంతో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ప్రజలందరూ కరెంటును పొదుపుగా వాడాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సోలార్ సిస్టం ను ఉపయోగించుకొనివిద్యుత్ వినియోగాన్నితగ్గించుకోవచ్చని తెలిపారు.విద్యుత్వినియోగదారుల ఫిర్యాదులు వారంలో పరిష్కరించడానికి అధికారులు అందుబాటులో ఉన్నారన్నారు. నాణ్యమైన విద్యుత్తును అందించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. సమస్యలను టోల్ ఫ్రీ నెంబర్ 8712441912 తో పాటు 8712468043,8712468044,8712468045 లలో ఫిర్యాదు చేయడానికి అందుబాటులో ఉన్నాయని తెలిపారు. నాయకులు రఫిక్, అరుణ్ పటేల్, ఎలిటీమ్ నరసింహారెడ్డి, మహేశ్వర్ రెడ్డి , ఆదినారాయణ గౌడ్ల ఆధ్వర్యంలో రామంతపూర్ లోని ఇందిరానగర్, గాంధీ నగర్, రాజేంద్రనగర్, నేతాజీ నగర్ లో ట్రాన్స్ఫార్ చుట్టూ కంచే ఏర్పాటు చేయాలని, పాత రామంతపూర్ లో వంగిపోయిన విద్యుత్ స్తంభాలను మరమ్మత్తులు చేయాలని, రామంతపూర్ బగాయత్ కాలనీలో కరెంట్ స్తంభాలు ఏర్పాటు చేసి నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమం లో హబ్సిగూడ సర్కిల్ ఎస్ ఇ వెంకన్న, డి ఇ లు శ్రీనివాస్, సుబ్బారావు, జయప్రకాష్ నాయక్, అకౌంట్ ఆఫీసర్ ప్రభాకర్ రావు, ఏ డి ఈ శ్రీనివాస్, నరహరి చక్రవర్తి, ఏవోలు శ్రీనివాస్, వెంకటయ్య గౌడ్, ఏఈలు కిరణ్ కుమార్ రెడ్డి, నిఖిల్, మేఘనాథ్, శ్రీనివాసులు, విద్యుత్ వినియోగదారులు పాల్గొన్నారు.



కౌకూర్ కింది బస్తీ ప్రజలకు కమ్యూనిటీ హాల్ ఏర్పాటుకు మల్లికార్జున్ చొరవ



అల్వాల్ నవంబర్ 3 (ప్రజా జ్యోతి) మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు కౌకూర్ కింది బస్తీలోని భజన మందిరం వద్ద కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి సంబంధించి ఇంజినీరింగ్ అధికారులతో కలిసి స్థల పరిశీలన నిర్వహించారు. స్థానిక ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్మాణ ప్రతిపాదనను ముందుకు తీసుకెళ్తున్నారు.మల్కాజిగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, సామాజిక కార్యకర్త తుడిమెళ్ల మల్లికార్జున్ ఆధ్వర్యంలో జరిగిన ఈ పరిశీలనలో సూపరింటెండింగ్ ఇంజినీర్ లక్ష్మణ్, డీఈ పద్మలత, ఏఈ సత్యలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు స్థలాన్ని పరిశీలించి, కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి అవసరమైన స్థల పరిస్థితులు, స్థానికుల అవసరాలు, ప్రతిపాదిత పనులపై చర్చించారు.ఈ సందర్భంగా మల్లికార్జున్ మాట్లాడుతూ, కమ్యూనిటీ హాల్ నిర్మాణం పూర్తయితే బస్తీ ప్రజలకు అనేక విధాలుగా ఉపయోగపడుతుందని తెలిపారు. ముఖ్యంగా మహిళల సాధికారత కార్యక్రమాలు, యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ, స్థానిక సమావేశాలు, సాంస్కృతిక మరియు సామాజిక కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు ఈ భవనం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు.ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా ఈ ప్రతిపాదనను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లామని, నిర్మాణానికి అవసరమైన తదుపరి చర్యలు త్వరితగతిన చేపట్టాలని కోరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కాలనీ పెద్దలు, మహిళలు, బస్తీ ప్రజలు పాల్గొని కమ్యూనిటీ హాల్ ఆవశ్యకతను అధికారులకు వివరించారు.

ఉప్పల్ మినీ శిల్పారామం లో స్టేట్ హ్యాండ్లూమ్ ఎక్సపో

సాంస్కృతిక కార్యక్రమాలలో అలరించిన కూచిపూడి నృత్యం





ఉప్పల్, నవంబర్ 03, (ప్రజాజ్యోతి) ఉప్పల్ మినీ శిల్పారామం లో డెవలప్మెంట్ అఫ్ కమీషనర్ హ్యాండ్లూమ్స్, మినిస్ట్రీ అఫ్ టెక్స్టైల్స్, గవర్నమెంట్ అఫ్ ఇండియా వారు "స్టేట్ హ్యాండ్లూమ్ ఎక్స్పో" నిర్వహించడం జరుగుతుంది. కాశ్మీర్, ఉత్తరప్రదేశ్, నార్త్ ఈస్ట్ , కర్ణాటక, మధ్యప్రదేశ్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలనుండి చేనేత వస్త్రాలు విచ్చేసాయి. మంగళవారం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా సాయి గౌరీ శిష్య బృందం చే కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. గణేశా పంచరత్న, గణపతి తాళం, నారాయణతే నమో నమో, మంగళం, మరకత మణిమయ, కృష్ణ శబ్దం, బ్రహ్మాంజలి, ఈలమేఘ శరీర, శివ పాదం, కళ్యాణ రామ, కృష్ణ ముకుంద, మహిషాసుర మర్దిని మొదలైన అంశాలను వేదశి, కార్తీక, అనీషా, సహస్ర, అభిరాం, శ్రీరామ్, నవ్య, ఇషాన్వి, అదితి, త్రిశిక, జూషిత, రియా, అన్విక, అనన్య మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

ఎల్ నినోపై అవగాహన కల్పించిన మాస్టర్ మైండ్స్ విద్యార్థులు



అల్వాల్ నవంబర్ 3 (ప్రజా జ్యోతి) భూదేవి నగర్‌లోని మాస్టర్ మైండ్స్ పాఠశాల ఆధ్వర్యంలో ఎల్ నినో వాతావరణ పరిస్థితులపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ నాయకుడు అనిల్ కిషోర్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి ర్యాలీని లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొని ఎల్ నినో ప్రభావాలు, వాతావరణ మార్పులు, పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. వాతావరణంలో చోటుచేసుకునే మార్పులపై విద్యార్థులకు అవగాహన కల్పించడం, పర్యావరణం పట్ల బాధ్యతను పెంపొందించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జాన్ సురేష్ బాబు, డైరెక్టర్లు వెంకటేశం, శ్వేత, బీఆర్ఎస్ నాయకులు విజయశేఖర్, ప్రకాష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

20 ఏళ్ల సేవలు.. ఆశాలకు భద్రత కరువు!

డిసెంబర్ 15 నుంచి నిరవధిక సమ్మె

రూ.18 వేల వేతనం, పీఎఫ్, ఈఎస్ఐ కల్పించాలి:

సిఐటియూ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్



చేవెళ్ల, నవంబర్ 03(ప్రజా జ్యోతి): ఆశా వర్కర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, లేదంటే డిసెంబర్ 15 నుంచి నిరవధిక సమ్మె చేపడతామని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ హెచ్చరించారు. ఈ మేరకు ఆలూరు పీహెచ్‌సీలో సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో 28 వేల మంది ఆశా కార్యకర్తలు 20 ఏళ్లుగా ప్రజారోగ్య సేవలందిస్తున్నారని, గర్భిణులు, బాలింతలు, చిన్నారుల సంరక్షణతోపాటు వ్యాధుల నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. అయినా వారి శ్రమకు తగిన గుర్తింపు, ఉద్యోగ భద్రత లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆశాలకు నెలకు రూ.18 వేల ఫిక్స్‌డ్ వేతనం, పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. గత, ప్రస్తుత ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. పలుమార్లు ఆందోళనలు చేసినా ప్రభుత్వం స్పందించకపోవడంతో సమ్మెకు సిద్ధమవుతున్నట్లు అల్లి దేవేందర్ తెలిపారు. కార్యక్రమంలో ఆలూరు పీహెచ్‌సీ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

అనుమతి లేకుండా బోర్లు వేస్తే- కఠిన చర్యలు.

సాయి రామ్ బోర్వెల్ వాహనాలు సీజ్- భారీ జరిమానా.

అక్రమ బోర్ల పై ఉక్కుపాదం- కాప్రా తాసిల్దార్



ఉప్పల్,నవంబర్ 03, (ప్రజాజ్యోతి) కాప్రా మండల పరిధిలోని మొన్న ఆదివారం రాత్రి మల్లికార్జున నగర్ లో అనుమతులు లేకుండా బోర్ వేస్తున్న సాయిరాం బోర్ వెల్స్ వాహనాన్ని కాప్రా మండల తాసిల్దార్ మతిన్ ఆదేశాను సారం రెవెన్యూ ఇన్స్పెక్టర్ స్వర్ణలత రెడ్డి సీజ్ చేస్తూ మండల కార్యాలయానికి తరలించారు. మంగళవారం సాయిరాం బోర్వెల్ యజమాని సీజ్ అయిన వాహనానికి 50 వేల రూపాయల డిడి కట్టి ఇట్టి బోర్వెల్ వాహనాన్ని మండల కార్యాలయం నుండి విడిపించుకున్నారు. ఈ సందర్భంగా కాప్రా మండల రెవెన్యూ అధికారులు మండల పరిధిలో అనుమతి లేకుండా ఎవరు బోర్లు వేసిన కఠిన చర్యల్లో భాగంగా వాహనాలు మరియు బోర్ సీజ్ చేస్తూ భారీ జరిమానా విధిస్తామని తెలియజేస్తున్నారు.

ట్రాఫిక్ సీఐకి కౌన్సిలర్ సన్మానం!

రాఘవేందర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన మద్దెల శ్రీనివాస్



చేవెళ్ల నవంబర్ 03 (ప్రజా జ్యోతి): చేవెళ్ల ట్రాఫిక్ సీఐగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన రాఘవేందర్‌ను 14వ వార్డు కౌన్సిలర్ మద్దెల శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ రాఘవేందర్ మాట్లాడుతూ..ట్రాఫిక్ నియమాల అమలుకు ప్రజలు సహకరించాలని, రహదారి భద్రతకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకుడు అజీజ్, నవీన్ పాల్గొన్నారు.

బీజేపీకి రాజీనామా చేసిన పోతుగంటి మహేష్

తలకొండపల్లి,నవంబర్ 03 (ప్రజాజ్యోతి): రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంలోని బీజేపీలో ప్రకంపనలు సృష్టించే పరిణామం చోటుచేసుకుంది.మండల కేంద్రానికి చెందిన జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యులు,సీనియర్ నేత పోతుగంటి మహేష్ భారతీయ జనతా పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి,తన పదవులకు రాజీనామా చేశారు.ఈ మేరకు ఆయన నవంబర్ 03న బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు,జిల్లా అధ్యక్షులకు లేఖ రాశారు.

బీజేపీలో దళితులకు గుర్తింపు లేదు..పోతుగంటి మహేష్ ఆవేదనతన రాజీనామాకు గల కారణాలను వివరిస్తూ పోతుగంటి మహేష్ సంచలన వ్యాఖ్యలు చేశారు.కేవలం వ్యక్తిగత కారణాలే కాకుండా,బీజేపీ పార్టీలో దళిత సామాజిక వర్గానికి తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆయన ఆరోపించారు."గత 20 ఏళ్లుగా పార్టీ కోసం నిస్వార్థంగా పనిచేశాను,కానీ పార్టీలో దళిత నాయకులకు సరైన గుర్తింపు లేదు, గౌరవం లేదు" అని ఆయన ధ్వజమెత్తారు.ఎన్నికల సమయంలో మాత్రమే దళితులను వాడుకుని,తర్వాత పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు."నాలాంటి కింది స్థాయి దళిత కార్యకర్తల గోడు పై నాయకత్వానికి వినిపించడం లేదు" అని పేర్కొన్నారు.నాకు అవకాశం కల్పించిన నాయకత్వానికి,నాతో కలిసి పనిచేసిన కార్యకర్తలకు,నాయకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.తన రాజీనామాను ఆమోదించి పార్టీ సభ్యత్వం నుండి తొలగించాలని కోరుతున్నాను" అని లేఖలో పేర్కొన్నారు.

తలకొండపల్లి రాజకీయాల్లో కీలక పరిణామం





తలకొండపల్లి మండలం కల్వకుర్తి నియోజకవర్గంలో బీజేపీకి మంచి పట్టు ఉందని,ఇక్కడ పార్టీకి బలమైన క్యాడర్ ఉండడం అలాంటి మండలంలో 20 ఏళ్ల అనుభవం ఉన్న సీనియర్ దళిత నేత పార్టీని వీడటం బీజేపీకి కోలుకోలేని దెబ్బగా భావిస్తున్నారు.మండలంలో దళిత సామాజిక వర్గంలో పోతుగంటి మహేష్ కు మంచి పట్టు ఉందని విశ్వసనీయ సమాచార.ఆయన వెళ్లిపోవడంతో ఆ వర్గం ఓట్లు కూడా పార్టీకి దూరం అయ్యే ప్రమాదం ఉందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

కాంగ్రెస్ వైపు చూపు?

పోతుగంటి మహేష్ తదుపరి ఏ పార్టీలో చేరబోతున్నారు అనేది ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది.ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశం ఉందని,ఇప్పటికే ఆ పార్టీకి చెందిన కల్వకుర్తి నియోజకవర్గ కీలక నేతలతో చర్చలు జరిపారని ఆయన అనుచర వర్గం చెబుతోంది.కాంగ్రెస్ ప్రభుత్వం దళితులకు అందిస్తున్న సంక్షేమ పథకాల పట్ల ఆయన ఆకర్షితులయ్యారని ప్రచారం జరుగుతోంది.మరోవైపు బీఆర్ఎస్ లోకి వెళ్తారన్న ప్రచారం కూడా లేకపోలేదు.అయితే దీనిపై ఆయన ఇప్పటివరకు అధికారికంగా స్పందించలేదు.మరికొన్ని రోజుల్లో తన అనుచరులతో సమావేశమై తన భవిష్యత్ కార్యాచరణను ప్రకటించే అవకాశం ఉందని సమాచారం.స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో,దళిత నేత రాజీనామా బీజేపీకి ఇబ్బందికరంగా మారనుందని,ఈ పరిణామం మండలంలోని ఇతర దళిత నేతలపై కూడా ప్రభావం చూపే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరు పట్టభద్రుల ఓటరు నమోదు చేసుకోవాలి -- ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

కుత్బుల్లాపూర్ నవంబర్ 3(ప్రజా జ్యోతి) శేరిలింగంపల్లి నియోజకవర్గానికి సంబంధించి పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమంపై బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు సంబంధిత నాయకులతో హఫీజ్ పేట్ మరియు హైదర్ నగర్ డివిజన్ల ముఖ్య నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియపై నాయకులతో చర్చించి, అర్హులైన పట్టభద్రులందరూ ఓటరుగా నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. గత పట్ట భద్రుల ఓట్ల జాబితా ఆధారంగా పూర్తి వివరాలు సేకరించి అర్హులైన ప్రతి ఒక్కరు ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. నవంబర్ 6 చివరి తేదీ కావడంతో ఓటర్ నమోదు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని సూచించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి విజయం కోసం నాయకులు అభిమానులు కార్యకర్తలు బాధ్యతగా పనిచేయాలని పిలుపునిచ్చారు. నాయకులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో కృషి చేయాలని సూచించారు.మన ఇళ్లలోని పట్టభద్రులతోపాటు కాలనీ, డివిజన్ తో పాటు పరిచయం ఉన్న ప్రతి ఒక్కరి ఇళ్లలో పట్టభద్రులను గుర్తించి ఓటర్ నమోదు



చేపించాలి.పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓట్ల నమోదు ప్రక్రియ మొదట మన ఇంటి నుంచి ప్రారంభమవ్వాలి.గతంలో ఓట్లు వేసిన పట్టభద్రులు కూడా తిరిగి ఓటర్ నమోదును చేపించుకొని ఓటు హక్కును వినియోగించుకోవాలి.రాష్ట్రంలో కెసిఆర్ నాయకత్వాన్ని తిరిగి 70 శాతం మంది ప్రజలు కోరుకుంటున్నారని, ఎన్నికలెప్పుడు వస్తాయి, కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి ఎప్పుడూ చేస్తామని ప్రజలు ఎదురుచూస్తున్నారు .కానీ నేడు ప్రభుత్వ వైఫల్యాలు, పాలనలో కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థత, యువతను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మోసం చేస్తున్న తీరును ప్రజలకు వివరించి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్ విజయానికి కృషిచేయాలన్నారు.పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపులో మంచి మెజారిటీ సాధించేలా నాయకులు, కార్యకర్తలకు కృషి చేయాలి.ఈ సమావేశంలో పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు సంబంధిత నాయకులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కూన శ్రీశైలం గౌడ్ ప్రత్యేక చొరవ

తాగునీటి బోర్ల మంజూరుకు, 22-ూ జాబితా నుంచి కాలనీల తొలగింపునకు కలెక్టర్ సానుకూల హామీ

కుత్బుల్లాపూర్ నవంబర్ 3(ప్రజా జ్యోతి) చింతల్‌లోని రిడ్జ్ టవర్స్ వాసులు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యను మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ దృష్టికి తీసుకురాగా, ఆయన వెంటనే స్పందించారు. కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులను వెంటబెట్టుకొని జిల్లా కలెక్టర్ మనో చౌదరి కలిసి సమస్యను వివరించారు. కాలనీలో నూతన బోర్లు మంజూరు చేసి తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ నూతన బోర్ల ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

అదేవిధంగా రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని విజయనగర్, మారుతి నగర్ కాలనీలకు చెందిన సుమారు 400 కుటుంబాలు ఎదుర్కొంటున్న 22-ూ నిషేధిత జాబితా సమస్యను కూడా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఈ జాబితాలో చేర్చడం వల్ల ఇళ్ల రిజిస్ట్రేషన్లు, ప్లాట్ల క్రయవిక్రయాలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని వివరించి, సంబంధిత భూములను 22-ూ జాబితా నుంచి తొలగించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యపై కలెక్టర్ స్పందిస్తూ, పూర్తి వివరాలను పరిశీలించి రెవెన్యూ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ



ఇచ్చారు.ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయడమే తన లక్ష్యమని కూన శ్రీశైలం గౌడ్ పేర్కొన్నారు. ప్రజలకు మౌలిక సదుపాయాలు, ఆస్తుల రిజిస్ట్రేషన్ సమస్యల నుంచి విముక్తి కల్పించే వరకు తన వంతు కృషి కొనసాగిస్తానని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మిదేవేందర్, బుచ్చిరెడ్డి, మోతే శ్రీనివాస్ యాదవ్, కూన రాఘవేంద్ర గౌడ్, రిడ్జ్ టవర్స్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు జనార్దన్ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, సురేష్, పవన్, చక్రి, రమేష్ బాబు, రంగా రెడ్డి నగర్ డివిజన్ కి చెందిన షకీర్, ప్రభాకర్ రెడ్డి,మల్లం శీను, తదితరులు పాల్గొన్నారు..

కత్బుల్లాపూర్ నియోజకవర్గం లో పట్టభద్రుల ఓటర్ నమోదు కార్యక్రమం.

కుత్బుల్లాపూర్ నవంబర్ 3(ప్రజా జ్యోతి) తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితమ్మ ఆదేశాల మేరకు ఈరోజు ఉదయం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ఉషోదయ టవర్స్ నందు తెలంగాణ రక్షణ సేన మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి శీలం వీరేంద్ర కుమార్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బాధ్యులు ఎత్తరి మారయ్య అధ్యక్షతన త్వరలో జరగబోయే హైదరాబాద్ –రంగారెడ్డి–మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎలక్షన్స్ లో భాగంగా పట్టబద్రుల ఓటర్ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ చామర్తి సీతారాం, బెంజిమెన్ పాల్, ఎల్ పి రాజు, మనీష్ గుప్తా, మొండి సాయి కృష్ణ, సన్నీ గౌడ్, షియాజ్ హుస్సేన్, సాయి, మురళి, షేక్ అమీర్, ఎండీ సిరాజ్, మోస్సిన్ తెరాస నాయకులు తదితరులు పాల్గొన్నారు.



జానకీ నగర్ చోరీ కేసులో పోలీసుల పురోగతి.. భారీగా బంగారం, వెండి ఆభరణాలు స్వాధీనం



అల్వాల్ నవంబర్ 3 (ప్రజా జ్యోతి) అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జానకీ నగర్‌లో గత శనివారం రాత్రి జరిగిన చోరీ కేసును పోలీసులు ఛేదించారు. ఈ కేసులో చోరీకి గురైన భారీ మొత్తంలో బంగారు, వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకుని, ఒక నిందితుడిని అరెస్ట్ చేసినట్లు అల్వాల్ ఏసీపీ రమేష్ వెల్లడించారు.ఇంట్లోని కుటుంబ సభ్యులు శనివారం సాయంత్రం దమ్మాయిగూడలోని బంధువుల ఇంటికి వెళ్లిన సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు ఇంట్లోకి ప్రవేశించి చోరీకి పాల్పడ్డారు. ఈ ఘటనపై బాధితులు 100/112 నంబర్‌కు ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.అల్వాల్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ప్రశాంత్, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ నేతృత్వంలో ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగి సాంకేతిక ఆధారాల సహాయంతో నిందితులను గుర్తించాయి. దార్ల నెహెమయ్య అలియాస్ బ్రూస్లీ, నితిన్ ఫ్రాన్సిస్ కలిసి ఈ చోరీకి పాల్పడినట్లు ఏసీపీ తెలిపారు.ఈ కేసులో రెండో నిందితుడైన నితిన్ ఫ్రాన్సిస్‌ను బేగంపేటలోని బాలమ్ రాయ్ ఎక్స్ రోడ్స్ వద్ద అదుపులోకి తీసుకుని, అతని వద్ద నుంచి చోరీకి గురైన 29.2 తులాల బంగారు ఆభరణాలు, 27 తులాల వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. ప్రధాన నిందితుడు దార్ల నెహెమయ్య ప్రస్తుతం పరారీలో ఉన్నాడని, అతని కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు.సాంకేతిక ఆధారాలతో నిందితులను గుర్తించి, చోరీకి గురైన సొత్తును స్వాధీనం చేసుకోవడంలో సమర్థవంతంగా పనిచేసిన అల్వాల్ పోలీసు సిబ్బందిని ఏసీపీ రమేష్ ప్రత్యేకంగా అభినందించారు.

చేవెళ్ల ట్రాఫిక్ సీఐగా రాఘవేందర్

బాధ్యతలు చేపట్టిన నూతన అధికారి

ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా: సీఐ



చేవెళ్ల, నవంబరు(ప్రజా జ్యోతి): చేవెళ్ల ట్రాఫిక్ సీఐగా రాఘవేందర్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. సైబరాబాద్ లా అండ్ ఆర్డర్ విభాగం నుంచి బదిలీపై ఆయన ఇక్కడికి వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న సీఐ సతీష్ సైబరాబాద్‌కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా రాఘవేందర్ మాట్లాడుతూ.. చేవెళ్లలో ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తానన్నారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, రోడ్లపై క్రమశిక్షణతో వ్యవహరించాలని సూచించారు. ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. పట్టణంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు, వాహనదారులు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

ఇంద్రన్న కాలనీలో ఇందిరమ్మ మహిళా భవనం నిర్మించాలి.

సీపీఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్.



కుత్బుల్లాపూర్ నవంబర్ 3(ప్రజా జ్యోతి) బాచుపల్లి మండలం, నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని ఇంద్రన్న కాలనీలో కాలనీ వాసుల అవసరానికి ఇందిరమ్మ మహిళా భవన్ కమిటీ హాల్ కావాలని బాచుపల్లి మండల కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం సీపీఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్ మాట్లాడుతూ గత పదిహేను సం,, రల నుండి స్థానిక ప్రజలతో ఇంద్రన్న కాలనీ కల్చరల్ ఉ వెల్ఫేర్ అసోసియేషన్ తో కలిసి ఆ కాలనీ వాసిగా, కాలనీ అధ్యక్షునిగా అనేక సార్లు కలెక్టర్ కి, ఆర్డీఓ కి, మండల తహసీల్దార్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది అని అన్నారు. వాణి రెడ్డి బాచుపల్లి మండల తహసీల్దార్ గా వచ్చిన తరువాత కలెక్టర్ నుండి సర్వే చేయమని ఆర్డర్ పంపారు. తహసీల్దార్ అప్పుడు సర్వేయర్ గా ఉన్న సింధు కి సర్వే చేయమని మెమో ఇచ్చారు. సింధు కాలయాపన చేసింది కానీ ఇప్పడి వరకు సర్వే చేయలేదు.అని అన్నారు. ఆలాగే కొంత ఓటు నమోదు కార్యక్రమం వల్ల ఆలస్యం అయింది అని గుర్తు చేశారు. కనుక ఇప్పుడైనా ఇందిరమ్మ మహిళా భవన్ నిర్మాణం చేసే విధంగా సర్వే చేసి నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు పొన్నకంటి దస్తగిరి, నర్సింహా, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

గ్రామకంఠం భూములకు సర్వే చేయాలని వినతి


ఆర్డీవో, తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేత



చేవెళ్ల నవంబరు 03(ప్రజా జ్యోతి): చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని ఊరెళ్ల గ్రామకంఠం భూములకు సర్వే నిర్వహించాలని కోరుతూ స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు మంగళవారం ఆర్డీవో, తహసీల్దార్‌కు వినతిపత్రం ఇచ్చారు. గ్రామకంఠం భూముల సరిహద్దులను గుర్తించి, సర్వే ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని కోరారు. అధికారులు స్పందించి సమస్యకు పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఒకటో వార్డు కౌన్సిలర్ దూత మల్లేష్, రెండో వార్డు కౌన్సిలర్ దప్పు సువర్ణ చందు, మాజీ సర్పంచులు శెట్టి రమేష్, అరుణ నర్సింలు, మాజీ ఉపసర్పంచ్ సునిగంటి విట్టలయ్య, తిమ్మారెడ్డిగూడెం రాజు, ఉబ్బటి బీరప్ప, గూడెపు ప్రవీణ్, మహమ్మద్ జావిద్, గారెల కర్ణాకర్ గౌడ్, మహమ్మద్ జాగిర్, మహమ్మద్ సాజిద్, మహమ్మద్ ఆసిఫ్ పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రగతిపై నిరంతర మూల్యాంకనం చేపట్టాలి

మిడ్లైన్ పరీక్షలకు ఇప్పటి నుంచే సన్నద్ధం కావాలి -- జిల్లా అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ రామ్ మస్తాన్





పరిగి, నవంబర్ 03 (ప్రజాజ్యోతి): విద్యార్థుల విద్యా ప్రగతిని ఎప్పటికప్పుడు అంచనా వేయడానికి పాఠశాలల్లో నిరంతర మూల్యాంకనం నిర్వహించాలని వికారాబాద్ జిల్లా అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ రామ్ మస్తాన్ సూచించారు. విద్యా సంవత్సరం ప్రారంభంలో నిర్వహించిన బేస్‌లైన్ పరీక్షల అనంతరం నవంబర్‌లో మిడ్లైన్ పరీక్షలు నిర్వహించనున్న నేపథ్యంలో విద్యార్థులను ఇప్పటి నుంచే సన్నద్ధం చేయాలని ఆయన పేర్కొన్నారు. జిల్లా విద్యా ఫలితాల్లో వికారాబాద్ జిల్లాను మొదటి స్థానంలో నిలిపేందుకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు.

మంగళవారం పరిగి జడ్పీహెచ్ఎస్ నంబర్-1 పాఠశాలలో నిర్వహించిన పాఠశాల సముదాయ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు తరచూ అభ్యాస పరీక్షలు నిర్వహించి, వారి విద్యా సామర్థ్యాలను మెరుగుపరచాలని సూచించారు. విద్యార్థుల ప్రగతిని ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఉపాధ్యాయులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిగి మండల విద్యాధికారి అంజయ్య, పరిగి జడ్పీహెచ్ఎస్ నంబర్-1 పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాల్, వనరుల వ్యక్తులు ఎండీ ఉస్మాన్ అలీ, రాజేష్, అకాడమిక్ ప్యానల్ బృంద సభ్యులు లక్ష్మణ్, పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. చిట్యాల పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కూడా హాజరయ్యారు.

బర్త్ డే కార్యక్రమం లో పాల్గొని చిన్నారి ని ఆశ్వీరదించిన మోత్కూర్ సర్పంచ్, విజిఉ సంఘాల అధ్యక్షులు రామకృష్ణ ధనేశ్వర్



దోమ నవంబర్ 03 (ప్రజాజ్యోతి) : మండల పరిధిలోని మోత్కూర్ గ్రామస్తులైన గునిగారి వెంకటయ్య పంచాయతీ సెక్రెటరీ కూతురు బర్త్ డే కార్యక్రమం మంగళవారం నాడు పరిగి ఫంక్షన్ హాల్లో జరిగింది.ఈ కార్యక్రమంలో మోత్కూర్ గ్రామ సర్పంచ్ ఆనంద్ కుమార్,వికారాబాద్ జిల్లా ఉద్యోగ సంఘాల అధ్యక్షులు కొత్తపేట రామకృష్ణ దనేశ్వర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుండాల రామచంద్ర రెడ్డి,మోత్కూర్ గ్రామ పంచాయతీ సెక్రెటరీ రవీందర్ రెడ్డి లు పాల్గొని చిన్నారికి శుభాకాంక్షలు తెలిపి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఈ కార్యక్రమంలో పాల్గొన్న పెద్దలందరూ ఆ చిన్నారికి ఆశీస్సులు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎర్ర సారంగి, ఏబీ న్యూస్ రిపోర్టర్ కృష్ణ,వార్డ్ మెంబర్స్ సంపెల్లి చెన్నయ్య, సంపల్లి వెంకటయ్య,మాజీ వార్డ్ మెంబర్ గూద చిన్నయ్య,రిపోర్టర్ విజయ్,మొగులాలీ,సిద్ది సాయిలు,గట్టు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మేడిపల్లి యువకుడి మృతిపై వీడని మిస్టరీ

వారం రోజుల తరువాత వెలుగులోకి వచ్చిన అనుమానాలు

తండ్రి ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు.. పోస్టుమార్టం నివేదికపై ఉత్కంఠ



మొయినాబాద్: నవంబర్ 03 (ప్రజా జ్యోతి) మొయినాబాద్ మండల పరిధిలోని మేడిపల్లి గ్రామంలో యువకుడి మృతి వ్యవహారం మలుపు తిరిగింది. పాము కాటుతో మృతి చెందినట్లు తొలుత భావించి అంత్యక్రియలు నిర్వహించినప్పటికీ, మృతిపై తండ్రి అనుమానాలు వ్యక్తం చేయడంతో పోలీసులు రంగంలోకి దిగారు. వారం రోజుల క్రితం ఖననం చేసిన మృతదేహాన్ని మంగళవారం వెలికితీసి పోస్టుమార్టం నిర్వహించడంతో గ్రామంలో తీవ్ర చర్చకు దారితీసింది.

పాము కాటు అంటూ కుటుంబానికి సమాచారం

మేడిపల్లి గ్రామానికి చెందిన కుమ్మరి ప్రశాంత్ (28)కు వివాహమైంది. షాబాద్ మండలంలోని ఓ ప్రైవేట్ కంపెనీలో గత మూడు నెలలుగా ఉద్యోగం చేస్తున్నట్లు కుటుంబ సభ్యులకు చెప్పేవాడు. ఈ క్రమంలో ఒకరోజు విధులకు వెళ్లి తిరిగి వస్తున్న సమయంలో పాము కాటుకు గురైనట్లు కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చాడు. కొద్దిసేపటికే ప్రశాంత్ మృతి చెందడంతో కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. కుటుంబ సభ్యులు, గ్రామస్తుల సమక్షంలో అంత్యక్రియలు నిర్వహించి మృతదేహాన్ని ఖననం చేశారు.

ఉద్యోగం విషయంలో తండ్రికి అనుమానం

అయితే కుమారుడు చెబుతున్నట్లుగా ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేయడం లేదని తండ్రి కుమ్మరి రాజుకు తెలియడంతో అనుమానాలు మొదలయ్యాయి. తన కుమారుడి మృతికి గల కారణాలపై సందేహాలు వ్యక్తం చేస్తూ మొయినాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. దీంతో పోలీసులు ఫిర్యాదును స్వీకరించి విచారణ చేపట్టారు. మృతికి అసలు కారణాలను నిర్ధారించేందుకు మృతదేహాన్ని వెలికితీసి పోస్టుమార్టం చేయించాలని నిర్ణయించారు.

పోస్టుమార్టం నివేదిక కోసం ఎదురుచూపులు

మంగళవారం మొయినాబాద్ తహసీల్దార్ గౌతమ్ కుమార్, ఆర్ ఐ రాజేష్, ఎస్ ఐ వెంకన్న, ఎస్ ఐ శ్రీనివాస్, పోలీసు సిబ్బంది, గ్రామస్తుల సమక్షంలో ఖననం చేసిన మృతదేహాన్ని వెలికితీశారు. అనంతరం హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యురాలు డాక్టర్ సుధా పోస్టుమార్టం నిర్వహించారు. పోస్టుమార్టం నివేదిక అందిన తర్వాతే ప్రశాంత్ మృతికి గల అసలు కారణాలు వెల్లడవుతాయని పోలీసులు తెలిపారు. దీంతో నివేదికపై కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తుల్లోనూ ఉత్కంఠ నెలకొంది.

జుంటుపల్లి దేవాలయ పునఃనిర్మాణం

అభివృద్ధి పనులకు నిధులకై ప్రతిపాదనలు.





యాలాల్ నవంబర్ 3 ప్రజా జ్యోతి తాండూరు శాసన సభ్యుల సహకారంతోఎస్డీఎఫ్ నిధులతో జుంటుపల్లి దేవాలయ పునఃనిర్మాణ మంజూరుకై ప్రతిపాదనలు సిద్ధం చేయడం జరిగిందని టీపీసీసీ ప్రచార కమిటీ కోఆర్డినేటర్ కరణం పురుషోత్తమరావు అన్నారు. మంగళవారం జుంటుపల్లి దేవాలయ ప్రాంగణంలో అభివృద్ధి అంచనాలను పర్యవేక్షించారు. అనంతరం వారు మాట్లాడుతూ... త్వరలో దేవాలయానికి మహర్దశ పట్టనుందన్నారు. మొదటి విడత 10 కోట్లు, రెండవ విడత 10 కోట్లు మంజూరు చేయాలని ప్రతిపాదనలు సిద్ధం చేయడం జరిగిందన్నారు. మొదటి విడతలో అర్ధ మంటపం, మహా మంటపం, ఆంజనేయ స్వామి దేవాలయం, బలిపీఠం, తూర్పు రాజు గోపురం, రెండవ విడతలో ప్రాకార మంటపం, ఆఫీస్ గది, లక్ష్మీ దేవాలయం, యాగశాల వంటశాల దక్షిణ ద్వారం పడమర ద్వారం ఉత్తర ద్వారం పూర్తి చేయనున్నమన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజనీర్ విభాగం అధికారులు, ఈవో, దేవస్థాన వంశపారంపర్య చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

భారీ నకిలీ కరెన్సీ ముఠా గుట్టురట్టు

రూ.6.78 కోట్ల విలువైన నకిలీ రూ.500 నోట్లు స్వాధీనం

నలుగురు అరెస్ట్, మరో ముగ్గురు పరారీ



హైదరాబాద్ నవంబర్ 3 (ప్రజా జ్యోతి) : అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో భారీ నకిలీ కరెన్సీ ముఠాను ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ పోలీసులు పట్టుకున్నారు. అబ్దుల్లాపూర్‌మెట్ పోలీసులు, షాద్‌నగర్ ఎస్ఓటీ పోలీసులు సంయుక్తంగా చేపట్టిన ప్రత్యేక ఆపరేషన్‌లో ఈ ముఠా గుట్టును రట్టు చేశారు. నిందితుల నుంచి ఏకంగా రూ.6,78,00,000 (6 కోట్ల 78 లక్షల రూపాయల) విలువైన రూ.500 నకిలీ కరెన్సీ నోట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో మదుపోజు కర్ణాకర్ (ఏ1), చిన్నోళ్ల మాణిక్య రెడ్డి (ఏ2), చెరుకుపెల్లి రత్నాకర్ రెడ్డి (ఏ3), కరణం అజయ్ కుమార్ (ఏ4)లను పోలీసులు అరెస్ట్ చేశారు. మరో ముగ్గురు జల్లి వెంకటేష్, కుంజా బలరాజు, కంపసటి శ్రీనివాస్ పరారీలో ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. అద్దె ఇంట్లో నకిలీ నోట్ల తయారీ కుంట్లూర్‌లో ఓ ఇంటిని అద్దెకు తీసుకున్న నిందితులు యూట్యూబ్, సోషల్ మీడియా వీడియోల ద్వారా నకిలీ కరెన్సీ తయారీ విధానాలను తెలుసుకుని, ఫొటోషాప్ సాఫ్ట్‌వేర్ సహాయంతో నకిలీ రూ.500 నోట్లను ముద్రిస్తున్నట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. పోలీసులమంటూ బెదిరింపులు.. డబ్బుల దోపిడీ నిందితులు నకిలీ ఐడీ కార్డులు, డమ్మీ పిస్టల్స్, వాకీటాకీలను ఉపయోగిస్తూ పోలీసులమని చెప్పి ప్రజలను బెదిరించి అసలు డబ్బులను దోచుకుంటున్నట్లు పోలీసులు గుర్తించారు. భారీగా సామగ్రి స్వాధీనం అబ్దుల్లాపూర్‌మెట్ వద్ద డిజైర్ కారులో ప్రయాణిస్తున్న సమయంలో వాహన తనిఖీలు నిర్వహించిన పోలీసులు నిందితులను పట్టుకున్నారు. అనంతరం ఘటనాస్థలంతో పాటు కుంట్లూర్‌లోని అద్దె ఇంట్లో తనిఖీలు చేపట్టి కలర్ ప్రింటర్లు, స్కానర్, ల్యామినేషన్ మెషిన్, ల్యాప్‌టాప్, ఫేక్ నంబర్ ప్లేట్లు, కటింగ్ మెషిన్లు తదితర సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి తదుపరి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. పరారీలో ఉన్న మరో ముగ్గురు నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

యువతను ఐక్యంగా ముందుకు తీసుకు వెళ్తా

ముదిరాజ్ మండల యూత్ అధ్యక్షునిగా ఎం,నరేష్



బంట్వారం, నవంబర్ 3 (ప్రజాజ్యోతి): బంట్వారం మండల కేంద్రంలోని మంగళవారం నాడు వికారాబాద్ జిల్లా ముదిరాజ్ యూత్ అధ్యక్షులు లొంక నర్సింలు ఆధ్వర్యంలో ముదిరాజ్ మండల కమిటీ నిర్వహించారు, మండల యూత్ ముదిరాజ్ అధ్యక్షునిగా ఎం, నరేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు, ఈ సందర్భంగా ఎం, నరేష్ మాట్లాడుతూ,,, యువతను ఐక్యంగా ముందుకు తీసుకువెళ్తూ, ముదిరాజ్ సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు, తనపై నమ్మకంతో ఈ బాధ్యత అప్పగించిన సంఘం పెద్దలకు నాయకులకు, యువతకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ముదిరాజ్ అధ్యక్షులు మోహన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

కలుషిత నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

రూ.9 లక్షలతో నూతన తాగునీటి పైపులైన్ పనులు ప్రారంభం: భానుక నర్మద మల్లిఖార్జున్

బోయిన్ పల్లి, నవంబర్ 3 (ప్రజా జ్యోతి): సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని 4వ వార్డు రాజలింగం గార్డెన్, శ్రీనివాస గార్డెన్ ప్రాంతాల్లో కలుషిత తాగునీటి సమస్యకు పరిష్కారం లభించనుంది. గత కొంతకాలంగా తాగునీటి పైపులైన్లలో మురుగునీరు కలవడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు కంటోన్మెంట్ బోర్డు నిధుల నుంచి రూ. 9 లక్షలు మంజూరు కావడంతో నూతన తాగునీటి పైపులైన్ నిర్మాణ పనులను బానుక నర్మద మల్లిఖార్జున్ ప్రారంభించారు.స్థానిక బస్తీ ప్రజల విజ్ఞప్తి మేరకు ఈ సమస్యను కంటోన్మెంట్ బోర్డు సీఈఓతో పాటు వాటర్ వర్క్స్ అధికారి రాజ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన అధికారులు నూతన పైపులైన్ ఏర్పాటుకు నిధులు కేటాయించడంతో పనులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా బానుక నర్మద మల్లిఖార్జున్ మాట్లాడుతూ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించడం తమ ప్రాధాన్యత అని, ప్రజారోగ్యానికి ఇబ్బందులు కలగకుండా కలుషిత నీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.అదేవిధంగా 2, 3వ వార్డుల పరిధిలో ఉచిత తాగునీటి పథకానికి సంబంధించి అధిక బిల్లులు వస్తున్నాయని బస్తీ ప్రజలు తన దృష్టికి తీసుకొచ్చినట్లు తెలిపారు. ఈ విషయాన్ని స్థానిక ఎంపీ ఈటల రాజేందర్ దృష్టికి తీసుకెళ్లి ప్రజలకు న్యాయం జరిగేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రాబోయే కంటోన్మెంట్ బోర్డు సమావేశంలో ఈ అంశాన్ని చర్చించి అధిక బిల్లుల సమస్య పరిష్కారానికి తగిన నిర్ణయం తీసుకునేలా ప్రయత్నిస్తానన్నారు.ఉచిత తాగునీటి పథకం ప్రయోజనం పొందేందుకు వినియోగదారులు తమ నీటి కనెక్షన్లకు ఆధార్ కార్డును అనుసంధానం చేసుకోవాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకం ప్రయోజనం అందేలా అవగాహన కల్పిస్తామని పేర్కొన్నారు.పేద, మధ్యతరగతి ప్రజలపై అదనపు ఆర్థిక భారం పడకుండా చూడటమే తమ లక్ష్యమని, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని బానుక నర్మద మల్లిఖార్జున్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ బీజేపీ నాయకులు టోపీ శంకర్, బీజేపీ కన్వీనర్ విజయ్ ఆనంద్, రాజ్ మల్లేష్, ప్రభాకర్, రాములు, శంకర్, రాజు, రమేష్ చారి, నర్సింగ్, ప్రేమ్ కుమార్, జగన్ తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక బస్తీ ప్రజలు, కాలనీ పెద్దలు పాల్గొన్నారు.



హనుమత్ దీక్ష వాల్ పోస్టర్ల విడుదల



యాచారం, నవంబర్ 03 (ప్రజాజ్యోతి): నక్కగుట్ట తండాలో శ్రీశ్రీ కేతవత్ జయరాం గురుస్వామి పిలుపు మేరకు హనుమాన్ శక్తి జాగరణ సమితి యువజన విభాగం ఆధ్వర్యంలో మద్దిమడుగు పబ్బతి ఆంజనేయ స్వామి హనుమత్ దీక్ష వాల్ పోస్టర్లను ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. ఈ నెల 11 నుండి 14వరకు మద్దిమడుగు పబ్బతి ఆంజనేయ స్వామి హనుమత్ దీక్ష మాలధారణ ఉత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉత్సవాల్లో ప్రజలు భక్తులు అసంఖ్యాకంగా పాల్గొని ఉత్సవాలను జయప్రదం చేయాలని కోరారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com

ఎండిన పంట పొలాలను పరిశీలించిన అధికారులు

పంట నష్టంపై సమగ్ర నివేదిక ప్రభుత్వానికి అందించాలి
ఏడీఏ శోభారాణి



తలకొండపల్లి నవంబర్ 03 (ప్రజాజ్యోతి): ఎల్ నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితుల కారణంగా ఎండిపోయిన పంటల పొలాలను తలకొండపల్లి మండల వ్యవసాయ అధికారి ఏడీఏ శోభారాణి పరిశీలించారు.తలకొండపల్లి మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో తలకొండపల్లి మండల వ్యవసాయ అధికారి రేణుకా చక్రవర్తితో కలిసి మొక్కజొన్న,వరి,కంది తదితర పంటలు ఎండిపోయిన పొలాలను ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా ఏడీఏ శోభారాణి మాట్లాడుతూ..మండలంలోని వివిధ గ్రామాల్లో ఎండిపోయిన పంటల వివరాలను సేకరించి,పంట నష్టంపై సమగ్ర నివేదిక తయారు చేసి ప్రభుత్వానికి పంపిస్తామని తెలిపారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 3వ తేదీ నుంచి 7వ తేదీ వరకు గ్రామాల్లో ఎండిపోయిన పంట పొలాలను పరిశీలిస్తామని చెప్పారు.ఎండిపోయిన పంట పొలాల వద్దకు వచ్చినప్పుడు రైతులు అక్కడ ఉండి పంటలు ఎలా ఎండిపోయాయో,ఎంత నష్టం జరిగిందో,నాటి మొదలుకు సాగు ఖర్చు వివరాలని ఏడీఏ కోరారు.గ్రామాల్లో సర్పంచులు, వ్యవసాయ అధికారులు దండోరా వేయించి వ్యవసాయ అధికారులను పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు.రైతులు తమ పంటలు ఎండిపోవడంతో తీవ్రంగా నష్టపోయామని,పెట్టిన పెట్టుబడి కూడా రాకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.సకాలంలో వర్షాలు లేకపోవడం,బోర్లు ఎండిపోవడంతో పంటలు ఎండిపోయాయని రైతులు తెలిపారు.ప్రభుత్వం తమను ఆదుకోవాలని,నష్టపరిహారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఈఓలు లలిత,సునీత,రైతు కమిటీల సభ్యులు,గ్రామాల రైతులు,వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రులందరూ ఎమ్మెల్సీ ఓటు హక్కును నమోదు చేసుకోవాలి



తలకొండపల్లి నవంబర్ 03 (ప్రజాజ్యోతి): పట్టభద్రులఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హులైన పట్టభద్రులందరూ తప్పకుండా ఓటు హక్కు నమోదు చేసుకోవాలని తలకొండపల్లి మాజీ జడ్పిటిసి సభ్యుడు పద్మ నరసింహ ముదిరాజ్ కోరారు.వెల్జాల్,గట్టు ఇప్పలపల్లి,చౌదర్ పల్లి గ్రామాలలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన పట్టభద్రుల ఓటర్ నమోదు కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు.గ్రామాల్లో ఇంటింటికి తిరుగుతూ పట్టభద్రుల వివరాలు సేకరిస్తున్న తీరును,నమోదు ప్రక్రియను ఆయన అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు హక్కు పొందేందుకు అర్హత ఉన్న ప్రతి పట్టభద్రుడు తప్పకుండా ఓటర్ గా నమోదు చేసుకోవాలని తెలిపారు.చాలా మంది డిగ్రీ పూర్తి చేసి ఉద్యోగాలు,వ్యాపారాలు, వ్యవసాయ పనుల్లో ఉన్నారని,అయినా ఓటు నమోదు చేసుకోవడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు.పట్టభద్రుల సమస్యలు,ఉద్యోగాలు,విద్యా సమస్యల పరిష్కారానికి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేయడం చాలా ముఖ్యమని చెప్పారు.పట్టభద్రుల ఓటు నమోదు చేయడంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు చురుకుగా పాల్గొనాలన్నారు.గ్రామాల వారిగా అర్హులైన పట్టభద్రుల పేర్లను గుర్తించి,వారందరినీ ఓటర్ గా నమోదు చేయించాలని చెప్పారు.ఒక్క ఓటు కూడా మిస్ కాకుండా చూడాలని,అవసరమైన డాక్యుమెంట్లు,ఫారం-18 నింపడంలో పట్టభద్రులకు సహాయం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తలకొండపల్లి మాజీ సర్పంచ్ లలితజ్యోతయ్య,వెల్జాల్ సర్పంచ్ వానరాసి రాములమ్మ తనయుడు వానరాసి వెంకటేష్,ఉపసర్పంచ్ విజయలక్ష్మి విజయ్ కుమార్,జిల్లా మాజీ కో-ఆప్షన్ సభ్యుడు ముజ్జుబుర్ రెహమాన్,వార్డు సభ్యులు శేఖర్ యాదవ్,ఎన్నికల పరిశీలకుడు బి.చందు,పి.రాజు,రాజురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్‌కు సీఐటీయూ సమ్మె నోటీసు

తలకొండపల్లి/కడ్తాల్ నవంబర్ 03 (ప్రజాజ్యోతి): రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలంలోని పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ కి సీఐటీయూ ఆధ్వర్యంలో సమ్మె నోటీసు మంగళవారం ఇవ్వడం జరిగింది.ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ఆశా వర్కర్ యూనియన్ నాయకులు ఈ నోటీసును అందజేశారు.గ్రామాల్లో ప్రజారోగ్యం కోసం నిరంతరం



పనిచేస్తున్న ఆశా వర్కర్లకు తగిన గౌరవ వేతనం,సౌకర్యాలు లేకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు జే. పెంటయ్య మాట్లాడుతూ...ఆశా వర్కర్లకు కనీస వేతనం అమలు చేయాలని, గౌరవ వేతనం పెంచాలని,ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు.సర్వేలు,టీకాలు,గర్భిణీ స్త్రీల సంరక్షణ,పిల్లల ఆరోగ్యం వంటి ఎన్నో పనులు చేస్తున్న ఆశా వర్కర్ల శ్రమకు తగిన గుర్తింపు లభించడం లేదని అన్నారు.డిమాండ్లు పరిష్కరించకపోతే సమ్మెకు దిగుతామని హెచ్చరించారు.ఆశా వర్కర్ మండల అధ్యక్షురాలు జ్యోతి మాట్లాడుతూ మండలంలోని ఆశా వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలను మెడికల్ ఆఫీసర్ దృష్టికి తీసుకెళ్లామని,త్వరలోనే పరిష్కరించాలని కోరామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ మండల ప్రధాన కార్యదర్శి లావణ్య,కోశాధికారి సబితా,మండలంలోని ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

తలకొండపల్లి బీజేపీలో..7 మోర్చాలకు అధ్యక్షుల నియామకం



తలకొండపల్లి నవంబర్ 03 (ప్రజాజ్యోతి) తలకొండపల్లి మండలంలో భారతీయ జనతా పార్టీకి కొత్త ఉత్సాహం వచ్చింది.మండలంలోని 7 మోర్చాలకు నూతన అధ్యక్షులను నియమిస్తూ బీజేపీ మండల అధ్యక్షులు నీలకంఠం పాండు జాబితాను మంగళవారం విడుదల చేశారు.జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు ఆచారి సూచన మేరకు ఈ నియామకాలు జరిగాయి.పార్టీని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేసే లక్ష్యంతోనే యువత,మహిళలు,రైతులు,బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ వర్గాలకు ప్రాతినిధ్యం కల్పిస్తూ ఈ కమిటీని ఏర్పాటు చేసినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.తలకొండపల్లి యువ మోర్చా అధ్యక్షుడిగా ఇసారి బాలకృష్ణ,దళిత మోర్చా అధ్యక్షుడిగా ఎట్టి రాజు,గిరిజన మోర్చా అధ్యక్షుడిగా జర్వుల సురేష్ నాయక్,ఓబీసీ మోర్చా అధ్యక్షుడిగా వసునురి హరికాంత్,మహిళా మోర్చా అధ్యక్షురాలిగా మొక్కాల సంతోష,కిసాన్ మోర్చా అధ్యక్షుడిగా ఎదిరె వెంకటేష్,మైనారిటీ మోర్చా అధ్యక్షుడిగా యం.డి రహీమ్ పాషా నియమితులయ్యారు.ఈ సందర్భంగా నీలకంఠం పాండు మాట్లాడుతూ...నూతన కమిటీ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ,ప్రజలకు అందుబాటులో ఉంటూ,రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేసే విధంగా ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.పార్టీ కార్యక్రమాలను ప్రతి గ్రామానికి తీసుకెళ్లడం,కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించడం,ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడం తమ ప్రధాన లక్ష్యమని నూతన మోర్చా అధ్యక్షులు తెలిపారు.మండలంలో పార్టీ కార్యకర్తలందరినీ కలుపుకొని ముందుకు వెళ్తామని,యువతను పెద్ద ఎత్తున పార్టీ వైపు ఆకర్షిస్తామని చెప్పారు.నూతన బాధ్యతలు స్వీకరించిన నాయకులను పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండలంలోని పలు గ్రామాలకు చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉపాధి హామీ చట్టానికి బడ్జెట్ పెంచాలి

తెలంగాణ వ్యకాసం జిల్లా అధ్యక్షుడు అంజయ్య
ఉపాధి హామీ కూలీలను సందర్శించిన వ్యకాసం
కరువులో కూలీలందరికీ పనులు కల్పించాలి
ఉపాధి హామీ నిధులు పూర్తిగా కేంద్రమే భరించాలి
సిఆర్డి ఆఫీస్ ముందు జరిగే ధర్నా జయప్రదం చేయాలి



యాచారం, నవంబర్ 03 (ప్రజాజ్యోతి): చౌదర్పల్లి, మొగుళ్ల వంపులో ఉపాధి హామీ కూలీలను తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు అంజయ్య సందర్శించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడారు. కరోనా సమయంలో పనులు లేక ఉన్న కూలీలందరికీ ఉపాధి హామీ చట్టం అండగా నిలిచిందన్నారు. ప్రస్తుతం ఎల్ నినో ప్రభావంతో భూగర్భ జలాలు అడుగంటిపోయి వ్యవసాయానికి తీవ్రమైన కరువు పరిస్థితి నెలకొందన్నారు. కరువులో కూలీలందరికీ పనులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే కూలీలందరికీ పనులు లేకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదన్నారు. ఉపాధి హామీ నిధులు పూర్తిగా కేంద్ర ప్రభుత్వం 100 శాతం భరించి చట్టానికి కావలసిన బడ్జెట్ ను పెంచాలని అన్నారు. సమస్యల పరిష్కారానికి సిఆర్డి ఆఫీస్ ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఇంపీరియల్ గార్డెన్స్ వద్ద గుర్తుతెలియని వ్యక్తి మృతి



బోయిన్ పల్లి, నవంబర్ 3.(ప్రజా జ్యోతి): బోయిన్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇంపీరియల్ గార్డెన్స్ సమీపంలో గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడు. సుమారు 60 ఏళ్ల వయస్సు కలిగిన వ్యక్తి అనారోగ్యంతో ఫుట్‌పాత్‌పై పడి ఉన్నట్లు మంగళవారం మధ్యాహ్నం గాంధీ ఆసుపత్రి నుంచి పోలీసులకు సమాచారం అందింది.దీంతో పెట్రోలింగ్ విధుల్లో ఉన్న బోయిన్‌పల్లి పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ ఎం. గణేష్, సిబ్బందితో కలిసి స్పందించారు. సదరు వ్యక్తిని గాంధీ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వైద్యులు వెల్లడించారు. అనంతరం మృతదేహాన్ని ఆసుపత్రిలోని మార్చురీ బాక్స్ నంబర్ 14లో భద్రపరిచారు.ఈ ఘటనపై పోలీసులు తదుపరి చట్టపరమైన చర్యలు చేపడుతున్నారు. మృతుడి వివరాలు తెలిసిన వారు బోయిన్‌పల్లి పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని కోరుతున్నారు.

మాల్ బస్టాండ్‌ను వెంటనే పునరుద్ధరించాలి

సర్పంచ్ బెల్లి అశోక్, ఎమ్మార్పీఎస్ మండల అధికార ప్రతినిధి మహేష్
మాల్ గ్రామానికి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలి
రవాణా సౌకర్యాలను అధికారులు నిర్లక్ష్యం చేయొద్దు
డిపో మేనేజర్ కు వినతి పత్రం అందజేత



యాచారం, నవంబర్ 03 (ప్రజాజ్యోతి): మాల్ కు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయడంతో పాటు, ఏళ్ల తరబడిగా నిరుపయోగంగా ఉన్న మాల్ బస్టాండ్‌ను వెంటనే పునరుద్ధరించాలని కోరుతూ డిపో మేనేజర్‌కు మాల్ సర్పంచ్ బెల్లి అశోక్, ఎమ్మార్పీఎస్ మండల అధికార ప్రతినిధి కంబాలపల్లి మహేష్ ఇతరులు వినతిపత్రం అందజేశారు. అనంతరం సర్పంచ్, మహేష్ మాట్లాడుతూ.. విద్యార్థులు, ఉద్యోగులు, ప్రయాణికుల రవాణా సౌకర్యాలను అధికారులు నిర్లక్ష్యం చేయకూడదని అన్నారు. నిత్యం బస్సుల కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. విద్యార్థులు సమయానికి పాఠశాలలు, కళాశాలలకు చేరుకునేలా ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని, ప్రజల సౌకర్యార్థం బస్టాండ్‌ను పునరుద్ధరించాలని కోరారు. మాల్ బస్టాండ్‌ను పునరుద్ధరించి, అవసరమైన బస్సులు ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

తలకొండపల్లి మండల స్థాయి సీడబ్ల్యూఎస్ఎన్ క్రీడా పోటీలు



తలకొండపల్లి నవంబర్ 03 (ప్రజాజ్యోతి): తలకొండపల్లి మండల కేంద్రంలో మండల స్థాయి సీడబ్ల్యూఎస్ఎన్ విద్యార్థుల ఆటల పోటీలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ పోటీల్లో మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన సీడబ్ల్యూఎస్ఎన్ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు.ఆటల పోటీల్లో భాగంగా పరుగు పందెం,బాల్ త్రో,లాంగ్ జంప్,మ్యూజికల్ చైర్ తదితర పోటీలు నిర్వహించారు.విద్యార్థులు ఎంతో ఆసక్తితో పోటీల్లో పాల్గొనగా,ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు వారిని ప్రోత్సహించారు.ఈ సందర్భంగా ఎంఈఓ చాంప్లానాయక్ మాట్లాడుతూ సీడబ్ల్యూఎస్ఎన్ విద్యార్థుల సమస్యలను ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు అర్థం చేసుకొని వారికి సపోర్ట్ గా ఉండాలని చెప్పారు.ప్రతి విద్యార్థిలో ఏదో ఒక ప్రతిభ ఉంటుందని,దానిని గుర్తించి ప్రోత్సహించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు.స్పెషల్ ఎడ్యుకేటర్ బట్టు రాఘవేందర్ మాట్లాడుతూ సీడబ్ల్యూఎస్ఎన్ విద్యార్థులను గుర్తించి ప్రతి విద్యార్థి సమస్యను అర్థం చేసుకొని వారికి అండగా నిలబడాలని,ప్రభుత్వం నుండి వచ్చే అన్ని సౌకర్యాలను ఉపయోగించుకోవాలని సూచించారు.సీడబ్ల్యూఎస్ఎన్ విద్యార్థులకు చదువుతో పాటు ఆటలు కూడా ఎంతో అవసరమని,ఇలాంటి పోటీలు వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయని తెలిపారు.అనంతరం పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో జీహెచ్ఎం ర్యూన్సీలక్ష్మి,ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం పండుగ అంజయ్య,ఎస్జీటీయూ జిల్లా కార్యదర్శి కబీర్,ఉపాధ్యాయులు శేఖర్,సంతోష్ కుమార్,ఎంఆర్సీ సిబ్బంది,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదుపై బీఆర్ఎస్ శ్రేణులకు దిశానిర్దేశం

అర్హులైన పట్టభద్రులందరూ నవంబర్ 6 లోపు ఓటర్లుగా నమోదు చేసుకోవాలి: మాజీ జడ్పీటీసీ పట్నం అవినాష్ రెడ్డి



షాబాద్, నవంబర్ 3 (ప్రజాజ్యోతి) గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాజీ జడ్పీటీసీ పట్నం అవినాష్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు సూచించారు. ంగళవారం షాబాద్ మండల కేంద్రంలో ఆయన ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఓటరు నమోదు కార్యక్రమంపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో చేవెళ్ల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్‌చార్జి రాంబాబు యాదవ్‌తో కలిసి పట్నం అవినాష్ రెడ్డి పాల్గొని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. నవంబర్ 6వ తేదీలోపు అర్హులైన పట్టభద్రులందరినీ ఓటర్లుగా నమోదు చేయించాలని సూచించారు. ఇందుకోసం మూడు రోజులపాటు తన కార్యాలయంలో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అనంతరం ఆయా గ్రామాలకు చెందిన యువతకు గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా క్రికెట్ కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నర్సింగరావు, కార్యదర్శి శ్రీరాంరెడ్డి, నాయకులు మధుసూదన్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, చాంద్ పాషా, వివిధ గ్రామాల సర్పంచులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నకిలీ నోట్ల ముఠా గుట్టురట్టు!





కుంట్లూరులో నకిలీ నోట్ల తయారీ కేంద్రం

రూ.6.78 కోట్ల దొంగనోట్లు స్వాధీనం

నలుగురు నిందితుల అరెస్టు.. మరో ముగ్గురు పరారీ

ప్రింటర్లు, స్కానర్లు, కట్టింగ్ యంత్రాలు సహా భారీగా సామగ్రి పట్టివేత

అబ్దుల్లాపూర్‌మెట్, నవంబర్ 3 (ప్రజాజ్యోతి): నకిలీ కరెన్సీ నోట్ల తయారీ ముఠా గుట్టును అబ్దుల్లాపూర్‌మెట్ పోలీసులు రట్టు చేశారు. సాంకేతిక ఆధారాలు, విశ్వసనీయ సమాచారంతో మహేశ్వరం జోన్ పరిధిలోని ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ పోలీసులు, షాద్‌నగర్ ప్రత్యేక ఆపరేషన్ బృందం (ఎస్ఓటీ) సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్‌లో నకిలీ నోట్ల తయారీకి పాల్పడుతున్న నలుగురిని అరెస్టు చేశారు. వారి నుంచి సుమారు రూ.6 కోట్ల 78 లక్షల విలువైన నకిలీ కరెన్సీ నోట్లను స్వాధీనం చేసుకున్నారు. ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ పరిధిలోని అబ్దుల్లాపూర్మెట్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పోలీస్ కమిషనర్ డా.తరుణ్ జోషి, మహేశ్వరం జోన్ డీసీపీ డా.కే నారాయణ రెడ్డి, ఇబ్రహీంపట్నం డివిజన్ ఏసిపి కెపివి రాజు, అబ్దుల్లాపూర్ మెట్టు పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ సిహెచ్ రాజు, షాద్నగర్ జోన్ ఎస్ఓటి ఇన్స్పెక్టర్ భూపాల్ శ్రీధర్ లతో కలిసి ఆయన ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించారు. నవంబర్ 1వ తేదీ రాత్రి 10.15 గంటల సమయంలో రామోజీ ఫిల్మ్‌సిటీ ప్రధాన ద్వారం ఎదురుగా, బాలాజీ ధాబా సమీపంలో జాతీయ రహదారి-65పై వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా మారుతి డిజైర్ కారులో నకిలీ నోట్లను తరలిస్తున్న నలుగురు పోలీసులకు పట్టుబడ్డారు. వారి నుంచి రూ.6,78,00,000 విలువైన నకిలీ నోట్లతోపాటు నేరానికి ఉపయోగించిన పలు పరికరాలను స్వాధీనం చేసుకున్నారు.

పోలీసులు అరెస్టు చేసిన నిందితులు:

1)మడుపోజు కర్ణాకర్ (27) -- ఇబ్రహీంపట్నం మండలం ఉప్పరిగూడ గ్రామం. 2)చిన్నోళ్ల మాణిక్యరెడ్డి (52) -- మెదక్-మల్కాజిగిరి జిల్లా,3)చెరుకుపల్లి రత్నాకర్‌రెడ్డి (30) -- జగిత్యాల జిల్లా, కోసునూరుపల్లి గ్రామం. 4)కరణం అజయ్‌కుమార్ (34) -- మహబూబ్‌నగర్ జిల్లా,

పరారీలో ఉన్న మరో ముగ్గురు నిందితులు

1)జెల్లి వెంకటేష్ (30) -- అబ్దుల్లాపూర్‌మెట్ మండలం,సాయినగర్ కాలనీ. 2)కుంజ బాలరాజు (46) -- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,3)కంపసాటి శ్రీనివాస్ (38) -- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,



సులభంగా డబ్బు సంపాదించాలనే ఆశతో..

సులభంగా డబ్బు సంపాదించాలనే ఆశతో నిందితులు నకిలీ కరెన్సీ నోట్లను తయారుచేసి మార్కెట్‌లో చలామణి చేయాలని కుట్ర పన్నారు. తొలుత మొదటి, రెండో, నాలుగో నిందితులు నకిలీ నోట్ల తయారీకి ప్రయత్నించి విఫలమయ్యారు. అనంతరం మొదటి, రెండో, నాలుగు, ఐదు, ఆరు నిందితులు మరో పథకం రచించారు.పోలీసు అధికారులుగా నటిస్తూ నకిలీ గుర్తింపు కార్డులు, డమ్మీ పిస్టల్ ఉపయోగించి కస్టమర్లను బెదిరించి డబ్బులు వసూలు చేయాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో ఇద్దరు వేర్వేరు వ్యక్తుల నుంచి రూ.2 లక్షలు, రూ.3 లక్షలు చొప్పున మొత్తం రూ.5 లక్షలు వసూలు చేసి తమలో తాము పంచుకున్నారు.

కుంట్లూరులో నకిలీ నోట్ల తయారీ కేంద్రం

అనంతరం మొదటి నుంచి నాలుగో నిందితులు కుంట్లూరులో ఓ ఇంటిని అద్దెకు తీసుకున్నారు. నకిలీ కరెన్సీ తయారీ కోసం ప్రింటర్లు, స్కానర్, లామినేషన్ యంత్రం తదితర పరికరాలను సమకూర్చుకున్నారు.మొదటి నిందితుడు అసలైన రూ.500 నోట్లను స్కాన్ చేసి, ఫొటోషాప్ సాఫ్ట్‌వేర్ ద్వారా వాటి చిత్రాలను సవరించి నకిలీ నోట్లు ముద్రించే విధానాన్ని యూట్యూబ్ వీడియోలు, సామాజిక మాధ్యమాల ద్వారా నేర్చుకున్నాడు. ముద్రించిన నోట్లను కత్తిరించి, అవసరమైన ప్రక్రియలు పూర్తి చేసి మార్కెట్‌లో చలామణి చేయాలని ప్రణాళిక రూపొందించారు.

ఒకటి ఇస్తే మూడు.. నాలుగు రెట్లు నకిలీ నోట్లు!

నకిలీ నోట్లను నేరుగా మార్కెట్‌లో చలామణి చేయడంలో విఫలమైన తర్వాత మొదటి, రెండో నిందితులు మరో కొత్త పద్ధతిని ఎంచుకున్నారు. ఒక రూపాయి అసలు కరెన్సీకి మూడు లేదా నాలుగు రూపాయల విలువైన నకిలీ నోట్లను ఇస్తామంటూ కస్టమర్లను ఆకర్షించాలని పథకం వేశారు.ముందుగా అసలైన కరెన్సీని చూపించి నమ్మకం కలిగించేవారు. అనంతరం ముఠా సభ్యులు నకిలీ పోలీసు గుర్తింపు కార్డులు, వాకీటాకీలు, నకిలీ తుపాకులతో పోలీసు అధికారులుగా నటిస్తూ, నకిలీ నంబర్ ప్లేట్లు ఉన్న వాహనాల్లో అక్కడికి చేరుకునేవారు. కస్టమర్లను బెదిరించి, చట్టపరమైన చర్యలు తీసుకుంటామంటూ భయపెట్టి వారి వద్ద ఉన్న అసలైన డబ్బును దోచుకుని పరారయ్యేవారు. ఈ క్రమంలో నవంబర్ 1న (టీఎస్ 04 ఈ వై 7291) మారుతి డిజైర్ కారులో నలుగురు వ్యక్తులు నకిలీ కరెన్సీ నోట్లను విజయవాడకు తరలిస్తున్నారని పోలీసులకు విశ్వసనీయ సమాచారం అందింది. దీంతో ఎస్ ఐ పి, అబ్దుల్లాపూర్మెట్ పోలీసులతో కలసి అబ్దుల్లాపూర్ మెట్ లోని రామోజీ ఫిలిం సిటీ ప్రధాన గేటు ముందు బాలాజీ ధాబా సమీపంలో తనిఖీలు నిర్వహించారు. అనుమానిత వాహనాన్ని అడ్డగించి తనిఖీ చేయగా కారులోని డిక్కీలో 8 లక్షల విలువైన 1600 నోట్ల కట్టలు, డమ్మీ పిస్టల్, రెండు బాబు సింగ్ వాకీటాకీ సెట్లు గుర్తించారు. హయత్ నగర్ మండలం కుంట్లూరులోని ఒక అద్దె ఇంట్లో సదరు నిందితులు నకిలీ కరెన్సీ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు వెల్లడయింది. నిందితులు అసలు కరెన్సీ నోట్ల చిత్రాలు కంప్యూటర్ సాఫ్ట్‌వేర్, ప్రింటింగ్ పరికరాలను ఉపయోగించి పెద్ద మొత్తంలో నకిలీ కరెన్సీ నోట్లను తయారు చేశారని ఆరోపణలు ఉన్నాయన్నారు. నిందితులు పోలీసు సిబ్బంది గా నటిస్తూ కాబోయే కొనుగోలుదారులను ఇతర వ్యక్తులను బెదిరించడానికి నకిలీ పోలీసు గుర్తింపు కార్డులు, డమ్మీ పిస్టల్స్ వాకీటాకీలను కుంట్లూరు లోని అద్దె ఇంట్లో సోదాలు నిర్వహించి 6.7 కోట్ల విలువైన 134 కట్టల 500 రూపాయల కరెన్సీ నోట్లతో పాటు నకిలీ కరెన్సీ తయారీలో ఉపయోగించినట్లు ఆరోపణలు ఉన్న సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు.ఈ ఘటనపై అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్‌స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 860/2026గా కేసు నమోదు చేశారు. భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్)లోని 178, 179, 180, 181, 318(4), 204, 205, 351(2), 61(2), 3(5) సెక్షన్లతోపాటు భారత వైర్‌లెస్ టెలిగ్రాఫీ చట్టంలోని 3, 6 సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

అర్హులైన పట్టభద్రులంతా ఓటు నమోదు చేసుకోవాలి

టిపిసిసి స్టేట్ ఓబీసీ అబ్సర్వర్ వరికుప్పల సుధాకర్

పట్టభద్రుల గొంతుక శాసనమండలిలో వినిపించాలి

ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండాలి

గడువు సమీపిస్తుండడంతో ఓటు నమోదు చేసుకోవాలి



యాచారం, నవంబర్ 03 (ప్రజాజ్యోతి): ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని టిపిసిసి స్టేట్ ఓబీసీ అబ్సర్వర్ వరికుప్పల సుధాకర్ చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మండల కేంద్రంలో మాట్లాడుతూ.. త్వరలో జరగనున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో మహబూబ్‌నగర్ -- రంగారెడ్డి -- హైదరాబాద్ జిల్లాల పరిధిలోని అర్హులైన ప్రతి పట్టభద్రుడు తమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటును తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని కోరారు.శ్రీ ముఖ్యంగా పట్టభద్రుల సమస్యలను శాసనమండలిలో వినిపించడానికి, విద్యావంతుల గొంతుకగా నిలవడానికి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు ఎంతో ప్రాధాన్యత కలిగి ఉన్నాయన్నారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి బలమని పట్టభద్రుల గొంతుక శాసనమండలిలో వినిపించాలంటే ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండాలన్నారు. నవంబర్ 6 గడువు సమీపిస్తుండడంతో చివరి వరకు చూడకుండా పట్టభద్రులంతా తమ ఓటు నమోదు చేసుకోవాలని ఆయన కోరారు.

ఎండిన వరి పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారి

నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వాలని విజ్ఞప్తి



తలకొండపల్లి నవంబర్ 03 (ప్రజాజ్యోతి): రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంలోని అంతారం గ్రామంలో చేతికొచ్చిన వరి పంట ఎండిపోవడం జరిగింది.సకాలంలో వర్షాలు లేకపోవడంతో గ్రామంలో చాలా మంది రైతుల వరి పంటలు ఎండిపోయాయి.ఈ విషయం తెలుసుకున్న వ్యవసాయ శాఖ ఏఈఓ అనిత గ్రామానికి చేరుకుని ఎండిపోయిన వరి పంట పొలాలను పరిశీలించారు.పంట ఎంత మేరకు నష్టపోయిందో,ఎంత విస్తీర్ణంలో పంట ఎండిపోయిందో క్షేత్రస్థాయిలో వివరాలు నమోదు చేసుకున్నారు.చేతికొచ్చిన పంట కళ్ల ముందే ఎండిపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.పెట్టిన పెట్టుబడి కూడా చేతికి రాకుండా పోయిందని,అప్పుల భారం పెరిగిపోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.నష్టపోయిన వరి పంట రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం అందించాలని రైతులు కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో రైతులు యాదవ సంఘం అధ్యక్షులు ఎనుముల మల్లయ్య,ఎనుముల కృష్ణయ్య,ఎనుముల రాములు,ఎనుముల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి కార్యక్రమాలకు పిలవకపోవడం శోచనీయం

యాలాల్ నవంబర్ 3 ప్రజా జ్యోతి జుంటుపల్లి దేవాలయ నిధుల విషయమై నిర్వహించిన సర్వేలో తనకు తెలియకుండా అభివృద్ధి నిధులపై చర్చించడం వివరించడం శోచనీయమని సర్పంచ్ శ్రీవాణి రమేష్ గౌడ్ అన్నారు. మంగళవారం జుంటుపల్లి శ్రీ రామచంద్రస్వామి దేవాలయ అభివృద్ధిలో భాగంగా రూపాయలు 20 కోట్ల ఎస్డిఎఫ్ నిధులతో అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనగై కాంగ్రెస్ పెద్దలు అధికారులు తలకు సమాచారం ఇవ్వకుండా అభివృద్ధి కార్యక్రమాలను వివరించడం బాధ కలిగిస్తుందన్నారు. అధికార పార్టీకి చెందిన తనకు విషయం తెలియకుండా విషయాన్ని చెప్పకుండా ఒక సర్పంచ్ అనే గౌరవం లేకుండా ఈ విధంగా తన గ్రామానికి సంబంధించిన దేవాలయ అభివృద్ధి విషయమై వివరించడం ఎంతవరకు సమంజసమన్నారు తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఈ విషయంపై దృష్టి సారించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నానన్నారు

మియాపూర్ 550 ఎకరాల ప్రభుత్వ భూములను కాపాడాలి:

వామపక్ష పార్టీల డిమాండ్

స్టాలిన్ నగర్, ముజఫర్ అహ్మద్ నగర్‌లలో సీపీఐ(ఎమ్), సీపీఐ(ఎమ్-ఎమ్) మరియు ఎంసీపీఐ(యు) నాయకుల విస్తృత పర్యటన.. మియాపూర్ గ్రామంలోని సర్వే నంబర్లు 100 మరియు 101 లో ఉన్న 550 ఎకరాల అత్యంత ఖరీదైన భూమి పూర్తిగా ప్రభుత్వానిదేనని ఇటీవల దేశ అత్యున్నత న్యాయస్థానం (సుప్రీంకోర్టు) చారిత్రాత్మక తీర్పునిచ్చిన నేపథ్యంలో, ఈ భూములపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పష్టమైన విధానాన్ని ప్రకటించాలని వామపక్ష పార్టీల నాయకులు డిమాండ్ చేశారు. భూ పరిధిలో ఉన్న పేదల నివాస ప్రాంతాలైన స్టాలిన్ నగర్, ముజఫర్ అహ్మద్ నగర్ ప్రజలను పరామర్శించేందుకు, అక్కడి పరిస్థితులను స్వయంగా పరిశీలించేందుకు వామపక్ష పార్టీల రాష్ట్ర నాయకత్వం మరియు ఎంసీపీఐ(యు) రాష్ట్ర కార్యదర్శి వర్గం పర్యటించాయి.

పట్టభద్రులారా.. ఓటు హక్కును నిర్లక్ష్యం చేయొద్దు

ఎమ్మెల్సీ ఓటరు నమోదుపై అర్హులైన పట్టభద్రులు ప్రత్యేక దృష్టి సారించాలి

ఓటు నమోదు చేసుకున్నప్పుడే ప్రశ్నించే హక్కుకు సార్థకత:

కారేపల్లి, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత కీలకమని, అర్హత ఉన్న ప్రతి పట్టభద్రుడు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ముందుగా ఓటరుగా నమోదు చేసుకోవాలని మండల మాజీ సీనియర్ జర్నలిస్టు అజ్మీరా వీరన్న పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు పట్ల విద్యావంతులు నిర్లక్ష్యం ప్రదర్శించడం ఆందోళనకరమన్నారు.మండల పరిధిలో డిగ్రీ పూర్తి చేసిన పట్టభద్రులు పెద్ద సంఖ్యలో ఉన్నప్పటికీ, ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు దరఖాస్తు చేసుకోవడంలో చాలామంది ఆసక్తి చూపడం లేదని పేర్కొన్నారు. పట్టభద్రుల సమస్యలను అర్థం చేసుకుని, వారి ఆకాంక్షలను శాసనమండలిలో బలంగా వినిపించే సమర్థవంతమైన నాయకుడిని ఎన్నుకునే అవకాశం విద్యావంతుల చేతుల్లోనే ఉందని స్పష్టం చేశారు.ఓటు హక్కును నమోదు చేసుకోకుండా ఎన్నికల సమయంలో నాయకులను ప్రశ్నించడం వల్ల ఆశించిన ప్రయోజనం

ఓటు నమోదుపై టీచర్లు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి: శ్రీశైల్ రెడ్డి పంజుగుల

బషీరాబాద్ మండలాల్లో ఉపాధ్యాయులతో అవగాహన సమావేశాలు

నవంబర్ 6లోపు అర్హులైన పట్టభద్రులంతా ఓటరుగా నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి



బషీరాబాద్ నవంబర్ 3ప్రజా జ్యోతి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదును ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని, ఉపాధ్యాయులు ముందుండి పట్టభద్రులందరినీ ఓటర్లుగా నమోదు చేయించాలని తాండూరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ శ్రీశైల్ రెడ్డి పంజుగుల కోరారు. ఈ నేపథ్యంలో మంగళవారం బషీరాబాద్ మండలాల్లో విస్తృతంగా పర్యటించి పలు పాఠశాలల ఉపాధ్యాయులతో అవగాహన సమావేశాలు నిర్వహించారు.బషీరాబాద్ మండలంలోని హైస్కూల్, మోడల్ స్కూల్‌ను సందర్శించి ఉపాధ్యాయులకు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటు నమోదు ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా శ్రీశైల్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదుపై అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. హైదరాబాద్--రంగారెడ్డి--మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు వచ్చే ఏడాది ఫిబ్రవరి, మార్చి నెలల్లో జరిగే అవకాశం ఉందని చెప్పారు. ప్రతి ఆరేళ్లకోసారి జరిగే ఈ ఎన్నికల్లో ఓటు వేయాలంటే ప్రతిసారీ కొత్తగా ఓటరుగా నమోదు చేసుకోవాల్సి ఉంటుందని, గతంలో నమోదు చేసుకున్నవారు కూడా మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని వివరించారు.2023 నవంబర్ 1వ తేదీకి ముందు డిగ్రీ పూర్తి చేసిన అర్హులైన పట్టభద్రులంతా ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఆన్‌లైన్‌లో కూడా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని, నవంబర్ 6 చివరి తేదీగా ఉందని తెలిపారు. సర్వర్ సమస్యల వల్ల నమోదు ప్రక్రియలో కొంత జాప్యం జరుగుతోందని, గడువు పొడిగించే అవకాశం ఉందనే సమాచారం ఉన్నప్పటికీ, అధికారిక ప్రకటన వచ్చే వరకు నవంబర్ 6లోపే నమోదు చేసుకోవాలని కోరారు.ఈ విషయంలో ఉపాధ్యాయులు బాధ్యత తీసుకోవాలని శ్రీశైల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఉపాధ్యాయులు చెబితే పట్టభద్రుల్లో అవగాహన పెరుగుతుందని, తమ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, పరిచయస్తుల్లో ఉన్న అర్హులైన ప్రతి ఒక్కరితో ఓటు నమోదు చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బషీరాబాద్ మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు పంజుగుల నర్సిరెడ్డి పాఠశాల ప్రిన్సిపల్ అనిలా ఉపాధ్యాయులు యూత్ ప్రెసిడెంట్ తాహెర్ బాండ్ సర్పంచులు జంగం వీరయ్య పాండురంగారెడ్డి రామ్ శెట్టి నవీన్ రెడ్డి జైపాల్ రెడ్డి ఉప సర్పంచ్ రజాక్ వెంకటరెడ్డి జమీర్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

గొర్రెలను శుభ్రం చేయడానికి వెళ్తుండగా విషాదం.. ఇద్దరు మృతి



ధారూర్, నవంబర్ 03(ప్రజా జ్యోతి): ఇద్దరు గొర్రెలను శుభ్రం చేయడానికి వెళ్తుండగా నీటిలో మునిగి మృతిచెందిన ఘటన మంగళవారం చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలం పరిధిలోని తరిగిపుల గ్రామనికి చెందిన అశోక్ (18), శ్రీనివాస్ (40) మేకలను మేపుకుంటూ జీవనం సాగిస్తున్నారు. మంగళవారం ఐదుగురు గొర్రెలను మేపుకుంటూ గ్రామ సమీపంలోని గుంతలో అశోక్ గొర్రెలను కాడగటానికి వెళు ండగా నీటిలో మునిగాడు. దీంతో శ్రీనివాస్, అశోక్ ని కాపాడెందుకు వెళ్లడు. ప్రమాదవశాత్తు ఇద్దరు నీటిలో మునిగి మృతి చెందారు. పైనున్న ముగ్గురు గ్రామస్తులకు సమాచారం ఇవ్వడంతో హుటాహుటిగా సంఘటన స్థలానికి చేరుకొని మృతదేశాలను వెలికితీశారు. ఈ విషయం అందుకున్న ధారూర్ సిఐ రఘురం, ఎస్సై సురేష్ లు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాలను పరిశీలించారు. పోస్టుమాస్టం నిమిత్తం వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని సీఐ, ఎస్ఐ లు తెలిపారు. దీంతో గ్రామంలో ఇద్దరు మృతి చెందడంతో విషాద ఛాయలు కలుముకున్నాయి.